Reg. No. 1118 315821

అదివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 25-8-43 No. 123

క్రిప్సు కాంగ్రెసు నేతలతో పునః రాయబారం నెరపాలి

లండను, ఆగస్టు 24:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు కాంగ్రెస్ నాయకులను కలసికొని, ఆగిపోయిన రాయబారములను మరల ప్రారంభింపవలెనని శ్రీ. సి రాజగోపాలాచారిగారు గావించిన ప్రకటనను నేడు న్యూస్ క్రానికల్ పత్రిక ప్రకటించెను.

శ్రీ రాజగోపాలాచారిగారి ప్రకటన యిట్లున్నది:—

సర్ స్టాఫర్డు క్రిప్సుగారు యిదివరలో కాంగ్రెస్ వారితో రాయబారములు జరిపియుండిరి కాని ఆరాయబారములు మధ్యలో ఆగిపోయెను. ఆరాయబారము లెక్కడ ఆగెనో అచ్చటినుండి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు మరల కాంగ్రెస్ వారితో రాయబారములు ప్రారంభించుచో భారత సమస్యా పరిష్కారమునకు రాచబాట యేర్పడును. ఏసమస్యలపై రాయబారములు భగ్నమయ్యెనో ఆసమస్యలు దూరస్థంగాను, అస్పష్టముగాను లేవు. కొంతకాలము జరిగియుండుట చేతను, కొన్ని సంఘటనలు జరిగియుండుట చేతను, అవి మనదృష్టిపథములోనికి వచ్చినవి. ఇప్పుడు వానిని సులభముగా సంతృప్తికరముగాను పరిష్కరింపవీలగును. సర్. స్టాఫర్డుగారు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని, పండితజవహర్లాల్ నెహ్రూగారిని మరల కలిసికొనవలెను. ఈ పని నిర్వహించుటకు సర్. స్టాఫర్డుగారికి కలఅర్హత మరెవ్వరికినిలేదు. జరిగిపోయిన దానిని మరిచిపోవలెను. ఆరోపణలను నిందలను ఆపివేయవలెను. 1942 సంవత్సరం ఏప్రిల్ 12 వ తేదీన బ్రిటిషుమంత్రి ఢిల్లీనుండి వెళ్లిపోయినప్పటినుండియు ఇప్పటివరకు మనదేశములో జరిగిన సంఘటనలు దుస్స్వప్న తుల్యముగా నెంచి సమస్యా పరిష్కారమునకై మరల మహత్తరమైన ప్రయత్నము గావింపవలసియున్నది. ఇది, పశ్చిమమున అక్షరాజ్యములు శిథిలమగుటకు పర్యవసానమునగాను, తూర్పున విజృంభణము సాగించుటకు ప్రారంభముగాను వుండును. ఇట్టి ప్రయత్నము గావించుచో బ్రిటిషువారు అపరిమితమైన బుద్ధికుశలతను, మిత్రభావమును ప్రకటించిన వారగుదురు. ఇంతియగాదు. బర్మాకు స్వాతంత్ర్యమొసంగబడినదను జపాను ప్రకటనకు గూడ యిది తగిన సమాధానముగా నుండును. ఈ ప్రకటన హాస్యాస్పదమే యైనను కేవలము అర్థవిరహితము కాదు.

లండను అభిప్రాయము

వావెలు వైస్రాయిగ ఇండియాకు పోవుటకు ముందు సర్ స్టాఫర్డుక్రిప్సుగారు ఇండియాకు పోయినచో ఇండియా రాజకీయ సమస్య పరిష్కారానికి చాల తోడ్పడునని యిచటి రాజకీయవేత్తలు అనుకొనుచున్నారు. పార్లమెంటు సమావేశం కాగానే చర్చిలు ప్రధానికి ఆ విషయం సూచింపబడును.

జపానుతో యుద్ధం ముందు

చీనా విదేశాంగమంత్రి డా॥ టి. వి. సూంగుగారు క్విబెకులో చర్చిలు రూజవెల్టు సమావేశానికి పోవుటలో విశేషం గలదు. మిత్రమండలివారు హిట్లరుతో ప్రత్యక్షంగా యుద్ధం చేయుటానికి ముందు జపానుతో యుద్ధం సాగించుటకు నిశ్చయించినట్లును, బర్మాపై దాడిసాగింతురనియు, అందుకనియే డా॥ సూంగుగారిని ఆహ్వానించిరనియు తెలియుచున్నది. అట్టినిర్ణయమే జరిగియుంటే ఇండియా దాడి బయలుదేరుటకు ప్రారంభశిబిరంగా ప్రధాన పాత్ర వహించవలసియుండును. అందుకని ఇండియా రాజకీయసమస్య పరిష్కరించినచో సుకరంగా నుండును.

ఆహారసమస్య

ఇండియాలో ఆహారధాన్యాలు చాలకున్నవనియు కలకత్తావీధులలో తిండిలేని వారి శవాలు ఎక్కువగనున్నవనియు, వార్తలు యిటీవల పత్రికలలో అలజడి కలిగించెను. ఇండియా కార్యాలయంవారు ఆహారసమస్యగూర్చి ఎక్కువ శ్రద్ధ వహించ ప్రారంభించిరి. ఇండియా ప్రభుత్వంవారు ఆహారం పంపించమని ఇంగ్లాండు అమెరికాలకు విన్నవించినచో ఇప్పుడు సరకు నౌకలు ఉన్నవి కనుక తప్పక పంపగలరు.

సర్ క్రిప్సుగారు నిన్నను చెస్టరు ఫీల్డులో ఉపన్యసించుచు "ఇండియాలో ప్రజలు యిస్తానుసారం దేశ పరిపాలనా విధానం నిర్ణయించుకుంటారో అది మనము యివ్వదలచినటువంటిది కాకపోయినా, అదియే మంచిదిగ నుండును" అని నుడివిరి. వారిపుట్టినట శుభసూచనగా ఎంచబడుచున్నది.

ఫ్రెంచి క్రూయిజర్లు మిత్రనౌకలతో తోడ్పడుచున్నవి

లండను, ఆగస్టు 24:—

లాఫింటాసెక్, లాటెరిబుల్ అను ఫ్రెంచి క్రూయిజర్లు, మధ్యధరా సముద్రమున మిత్రనౌకలకు సహకార మొసగుతూ వ్యవహరిస్తున్నట్లు ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయ ప్రకటన తెలుపుచున్నది.

జిబ్రాల్టరువద్ద నేనలు దింపబడుచున్నవి

లండను, ఆగస్టు 24:—

మంగళవారంరాత్రి జిబ్రాల్టరువద్ద మిత్రనావల రాకపోకలు అధికముగ నుండెననియు నాలుగు స్టీమర్లనుండి సేనలు దింపబడెననియు జర్మనురేడియో ఒక వార్త ప్రకటించబడెను.

రష్యను సేనల పురోగమనం

స్టాలినోకు సన్నిహిత ప్రమాదం

మాస్కో, ఆగస్టు 24:—

సోవియట్ ప్రకటన:—ఇవాళ ఖార్కావుకు దక్షిణనైరృతి దిశలవోతున్న రష్యను సేనలు మందుకుపోతూ కొత్తస్థానములనాక్రమించినవి. ఇజంకు దక్షిణంగా డొంబాస్‌లోనూ బొరోషిలావ్‌గ్రాడ్‌కు దక్షిణంగానూ రష్యనుసేనలు పురోగమిస్తూ చాలా నివాసస్థానముల నాక్రమించెను.

రాయిటర్స్ ప్రత్యేక విలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు:—

డొంబాస్‌రంగంలో రష్యనుల పట్టు సవలేట్టులేదు. స్టాలినోకు ఉపద్రవం మీదపడుతోంది. ఖార్కోవ్‌కు పశ్చిమంగా కట్టి పోరాటం జరుగుతోంది. ఖార్కావ్ ముట్టడి కనితీర్చులోనేట్లుగ జర్మనులు పోరుసాగిస్తున్నారు. రష్యను విమానదళం జర్మను సేనలను దిట్టంగా వెన్నంటుతోంది.

ఇంగ్లాండువైదాడులు

లండను, ఆగస్టు 24:—

నిన్నరాత్రి యీదేశంమీద జరిగిన దాడులలో అయిదు జర్మను విమానాలు ధ్వంసంగావింపబడెను.

జపానుపైయుద్ధం: క్విబెక్ నిర్ణయం

రష్యాతో సంప్రదింపులు: చైనాకు ఎక్కువసాయం

చర్చిల్ రూజువెల్టుప్రకటనలు

లండన్, ఆగస్టు 24:—

క్విబెక్ సమావేశము సమాప్తమైనది. ప్రధాని చర్చిలు, ప్రెసిడెంటు రూజవెల్టుగారలు సమష్టిగా ప్రకటన గావించియున్నారు. గత మే మాసాంతమున జరిగిన సమావేశానంతరము మిత్రమండలివారికి సంతృప్తికలిగించిన అనేకసంఘటనలను దృష్టియందుంచుకొని సభవారు ప్రపంచమందంతట జరుగుచున్న యుద్ధప్రక్రియలను సింహావలోకనము గావించిరనియు, రెండుదేశముల సైన్యములు, విమానదళములు, నౌకాదళములు ముందు చర్యకైకొనుట కవసరమగు నిర్ణయములు గావింపబడెననియు ప్రకటన తెలుపుచున్నది.

ప్రకటనలో మరియు ఈ క్రిందివిషయములు కలవు:—

మిత్రమండలి సేనానీకములు కార్యాచరణకు గడంగునప్పుడే ఈ నిర్ణయములేవో తెలియగలవు. ఐనను ఒక్కవిషయము మాత్రము చెప్పవచ్చును. సైనికవ్యవహారములకు సంబంధించిన చర్చలు జపానుపై జరుగుచున్న యుద్ధమునకు సంబంధించి యుండెను. ఇందువిషయమై బ్రిటను అమెరికా దేశములకు సంపూర్ణమగు ఏకీభావము కుదిరెను.

సైనికవ్యవహారములకు సంబంధించిన రాజకీయసమస్యల విషయమైగూడ సంపూర్ణమగు ఏకీభావము కుదిరెను. ఈ సంవత్సరము మధ్యయులోపల బ్రిటిషు అమెరికను అధికారులతో కూడిన మరియొక సభ జరుపుటకు నిర్ణయము జరిగెను.

జర్మనీ, ఇటలీ దేశములపై జరుగుచున్న యుద్ధమునకు సంబంధించిన నిర్ణయములు సమగ్రముగా సోవియటు ప్రభుత్వమువారికందజేయబడును.

ఫ్రాన్సు దాస్యవిమోచక సంఘమును అంగీకరించు విషయమునుగూడ సభవారు చర్చించిరి. ఈ సందర్భమున వారాంతమున చాలా ప్రభుత్వములు ప్రకటనలు గావింపవచ్చును.

రష్యా, బ్రిటను, అమెరికాల సమష్టి సభ

అమెరికా, బ్రిటను, రష్యాదేశముల సమష్టిసమావేశము జరుప వీలగునని బ్రిటిషు, అమెరికను ప్రభుత్వము లింకను ఆశించుచున్నట్లు ప్రధాని చర్చిలు తనప్రకటనలో సూచించెను.

చర్చిలు ప్రకటన

క్విబెక్కు, ఆగస్టు 25:—

నేడు బ్రిటిషు ప్రధాని చర్చిలు పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పెను:—

క్విబెక్కులో ప్రారంభమైన ఆంగ్లో అమెరికను యుద్ధతంత్ర సమాలోచన సభయొక్క పని పూర్తియైనది. ఏక సంకల్పంతో భవిష్యత్కర్తవ్యం నిర్ణయింపబడెను. మున్ముందు పెద్ద కార్యసన్నాహములు జరుగనున్నవి. కైరోబ్లాంకా సభ జరిగిననాటికంటె ఇప్పుడు మన సైనికబలము చాలా బాగా ఉన్నది.

జపానువై దండయాత్రావథకము

జపానుపై సాగింపదలంచిన దండయాత్రలో దీర్ఘకాల కార్యక్రమమున్నూ సద్యఃకాల కార్యక్రమమున్నూ నిర్ణయింపబడెను. ఈ కార్యక్రమములు చైనా విదేశాంగమంత్రియగు డా॥ సూంగుగారికి తెలియజేయబడెను.

అక్షరాజ్యాలమీద ఇప్పుడు అమెరికా రుస్తున్న ఇంగ్లాండు నూతన యావచ్ఛక్తిని వినియోగించి ప్రయోగించుటకు నిశ్చయించినది. ఈసభ వ్యవహారములు పూర్తియగువరకు మాకు ఒక్క నిమిషమైనా విశ్రాంతి లభించలేదు. ఈ సభా వ్యవహారాలు మాత్రమే గాక లండను నుంచి అనేక జరూరు వ్యవహార విషయాలు పరిష్కారార్థము ఎప్పటికప్పుడు మాకు వస్తూఉన్నాయి.

ఆయా సైనిక శాఖాధికారులు యీ సభలో అనేక గంటలకాలం కూర్చుండి లెక్కవివరాలు తయారుచేసి చిట్టచివరకు కార్యనిర్ణయములను చేశారు. చేసిన నిర్ణయాలు అందరికి తృప్తికరంగానే ఉన్నాయి. ఈ నిర్ణయముల ఫలింగా మన శత్రువులను ఒకరితర్వాత ఇంకొకరిని వరుసగా ఓడించుటకు పెద్దఎత్తులు వేయబడును. ఆశాలమునకై యెదురుచూస్తున్నాను.

రూజవెల్టు ప్రకటన

చర్చిలుగారి తర్వాత రూజవెల్టుగారు పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పిరి:—

క్విబెక్కుమహాసభ నిర్ణయములను మిత్రరాజ్యాలవారే అమలుపరచెదరు. యుద్ధంలో జయించువలెనంటే సేనలు మాత్రమే ఆపని సాధించవు. దేశంలోవున్న ప్రజలు కూడా తోడ్పడవలెను. ఈసభానిర్ణయములు కొనసాగవలెనంటే ఫ్యాక్టరీలలోను నౌకనిర్మాణశాలలందును, పొలములలోను పనిచేయువారందరును తోడ్పడవలెను.

కైరోబ్లాంకాసభలో చేసిన నిర్ణయములు కొనసాగింపబడెను.

ఇంకా మరికొన్ని ప్లానులు తయారుకావలసియున్నవి.

ఇది ప్రపంచ సంగ్రామం. పైరృతి పసిఫిక్కులోను, చైనాలోను జరుగుచున్న యుద్ధానికి సంబంధించిన సమస్యలున్నూ పసిఫిక్కుదీవి ఆక్రమణ విషయమున్నూ చర్చింపబడెను.

చైనాకు అమెరికను విమానసహాయం

క్విబెక్, ఆగస్టు 24:—

నేడు ప్రెసిడెంటు రూజవెల్టు చైనా విదేశాంగమంత్రియగు డా॥ టి. వి. సూంగ్‌గారితో చాలాకాలము సంభాషించెను. చైనా ఆగ్నేయ భాగమున పరిమితముగ నౌకవిమానదళమును నిర్వహించుటకు తగినన్ని విమానము లివ్వడము కలవని ప్రెసిడెంటు రూజవెల్టు సూంగుగారితో చెప్పెనని తెలియుచున్నది. బర్మాను మరల జయింపక పూర్వమే జపానునందలి పారిశ్రామికకేంద్రములపై ప్రచండమగు విమానదాడులు గావించుట ఈ విమానదళముయొక్క పనియై యుండును.

ఆగస్టు 23 తేదీన న్యూయార్కు నుండి వచ్చిన వార్తలలో ఈ క్రింది విషయములు కలవు:—

జపాను పారిశ్రామిక కేంద్రములపై ప్రచండ విమానదాడులు సాగించుటకుగాను చీనా తూర్పుభాగమున నౌక విమానదళము నేర్పరుప మిత్రమండలివారు నిర్ణయించిరను వార్త నేడు పత్రికలలో ప్రచురింపబడెను. అందుపై నిచ్చటి ప్రముఖులు అభిప్రాయము తెలుపుచు ప్రెసిడెంటు రూజవెల్టు, చర్చిల్‌గారలు చైనా విదేశాంగమంత్రికి సంతోషకరమగు వార్త నెరిగించిరనియు, ఇట్లు కాకపోయినచో సూంగ్‌గారిని క్విబెక్‌కు ఆహ్వానించి యుండెడివారు కారనియు చెప్పిరి.

జపాను కేంద్రములపై దాడులు సలుపుటకుగాను చైనా తూర్పుభాగము నందలి బాంబరు దళముల సంఖ్యను హెచ్చింపవలెనని చైనా కోరినట్లు తెలియుచున్నది.

సైనిక వ్యవహారముల విషయమై ముఖ్యనిర్ణయములు

బ్రిటిషు ప్రచారశాఖ మంత్రియగు బ్రెండెన్ బ్రాకెన్‌గారు పత్రికాప్రతినిధుల సభలో ముచ్చటించుచు నిట్లు చెప్పెను.

సైనికముగా నత్యంత ప్రాముఖ్యము వహించు నిర్ణయములు క్విబెక్ సభలో జరిగెను. నేడు 'సిలేడలు'లో జరిగినవిందు పెసిఫికునందలి వ్యూహరచనావిధానమునకు సంబంధించిన ముఖ్యవిషయములను నిర్ణయించుటకుగాను జరిగెను. ప్రెసిడెంటు రూజవెల్టు, చర్చిలు, డా॥ టి. వి. సూంగ్, రూజవెల్టు స్వకీయసలహాదారు హోపికిన్సుగారలు విందులో పాల్గొనిరి. ఈ నిర్ణయములేవో బాగుగా తెలిసికొనగోరుచో మీరు యుద్ధవిలేఖరులు కండు."

శనివారమువరకు చర్చిలుగారు కెనడాలో నుండురనియు కెనడానుండి వెట్లులోపుగా బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుననియు తెలియుచున్నది.

బాల్కనులద్వారా దాడిజరుప సాధ్యమా?

[ఐరోపా దండయాత్ర ఏయే వైపులనుండి జరువవచ్చునను విషయమై న్యూయార్కులో పి. యం. పత్రికలో ప్రకటింపబడిన వ్యాసాలలో ఇది బాల్కనురాజ్యాలద్వారా దండయాత్ర ప్రారంభించు విషయమై సాధకబాధకాలను చర్చించు వ్యాసం ఈ దిగువ ప్రకటింపబడినది.]

బాల్కన్లద్వారా దాడి జరపటానికి ఇటలీ ఫ్రాన్సులకన్న వైపర్తిక నిరోధాలెక్కువ. హిట్లరు అభేద్యకుడ్యాలికను సామీప్యానున్న బాల్కన్లపై దండయాత్ర జరపటంవల్ల లాభించేది తక్కువే. అయినా కన్పనిష్టారాలను పరిగణిస్తే ఐరోపా ఆగ్నేయ భాగంలో అంతబందోబస్తు జరగలేదు. బాల్కన్లపై దండయాత్రకు మూడుమార్గాలున్నాయి. ఏజియన్ సముద్రంపైనుంచి యుగోస్లావియా గుండా సాలోనికాకు పొయ్యేమార్గం మొదటిది. ఆల్బేనియన్ తీరమైదానంగుండా రెండోది. బల్గేరియాకు అడ్డంగా టర్కీమీదుగా డానూబ్ తీరానికి మూడోది. ఈ మూడింటిలో టర్కీ మార్గం సులభతరమైందిగా కనిపిస్తుంది. అయితే టర్కీ మిత్రపక్షం, చేరుతుందా అనేది అనిశ్చితం.

ఆగ్నేయ ఐరోపా భూభాగం మిట్టపల్లాలతో నిండిఉంది. 'బాల్కన్' అనే మాటకే పర్వతం అని అర్థం. దండయాత్ర ఏముఖంగా జరిపినా దుర్గమమైన నదీగర్భాన్ని దాటవలసియుంటుంది. ఇక్కడి గొరిల్లాలు మనకు తోడ్పడుతారు. సలోనికామార్గాన్ని సేనలు పోవాలంటే దక్షిణప్రాంతభూభాగాన్ని సముద్రప్రాంతాన్ని కైవసం కావించుకోవాలి. అనగా, క్రీట్, ఏజియన్ దీవులు, పర్వతమయమైన పెలోపొన్నెసాస్ దీవులు, గ్రీకు ద్వీపకల్పాన్ని పట్టుకోవాలి. క్రీట్ ముంచరాని ఒక రాక్షస విమానవాహక నౌకవంటిది. ఇది చాలా గడ్డు సమస్యే అవుతుంది. ఏజియన్ దీవులపై విమానాశ్రయాలు, రక్షణ కేంద్రాలను అక్షరాజ్యాలు నిర్మించుకున్నాయి. యెలోస్, నాక్సస్, సమోస్, బియాస్, లెమ్నాస్, మిటిలెనె, డొడెకనీస్ దీవులు, గ్రీకుద్వీపకల్పం, మిత్రసేనల గమనాన్ని చాల ఆలస్యంచెయ్యటానికి శత్రురాజ్యాలకు ఉపకరిస్తాయ్. సలోనికాకు ఒకసారి చేరినామంటే సాక్రపజ్జి, విషీల గుండా వర్దార్ మెరావాప్రాంతం కష్టమైనా ముందుకు దూసుకుపోవచ్చు. 1941 వసంతంలో ఈ మార్గాన్నే నాజీలు వెళ్లారు. 1918 లో మిత్రరాజ్యాలు చక్కగ అమర్చబడిన వ్యూహరచనచే కొద్దిరోజుల్లోనే బల్గేరియాను హతమార్చారు.

సాక్రపజ్జె దాటితే జనరల్ మిహలోవిచ్ నాయకత్వాన గొరిల్లాలు రైతులు మిత్రసేనలకు ఎల్లాఅయినా తోడ్పడితారు: ఒక్క ఆడుగు ముందుకుపోయిన కొద్దీ సప్లయిలైన్లు వృద్ధిఅవుతయ్

ఇక ఆల్బేనియకి తీరాన దిగినా చాలా చిక్కులున్నాయి. ఆల్బేనియన్ తీరాన్నుంచి ఉత్తరంగాపోయి- ఈశాన్యదిశగా యుగోస్లావియాలోని చిట్మిక్-పార్టిజాన్ జిల్లాల చేరవలసి ఉంటుంది. లేదా మొనాస్టిల్ మార్గాన సలోనికా చేరాలి. ఆవిధంగా శత్రుసేనలను గ్రీను స్ట్రీటులలో త్రొక్కెయ్యచ్చు. ఈ మార్గాన పోవాలంటే రాబోయేశత్రు దాడికి సిద్ధమవటానికి ముందు దక్షిణ ఇటలీని చేతులో పెట్టుకోవాలి. పైగా యుగోస్లేవియా లోపలికి పోవటానికి రెండు రహదారులేఉన్నవి.

ఏతావతా టర్కీమీదుగా పోయే మార్గమే తిన్నదైంది. రహదారుల పొకర్యం గలిగిందీను. దీనికేం పెద్దసన్నాహాలు అవసరంలేదు. బల్గేరియాలో నాజీవిముఖతా సోవియట్ సుముఖతా విశేషంగా ఉండటం ఒక సుగుణం. ఇంకా, బల్గేరియా, రుమేనియాలలో నల్లసముద్రతీరాల సేనల దింపుకోవచ్చు. బల్గాస్, వర్నాలు తూర్పు పశ్చిమ రైలుమార్గాలు ఆగిపొయ్యేచోట్లు. మెటిట్సాలోయలైనకు ఇది సమానమార్గాన పోతోంది.

రష్యా అమెరికా సంబంధాలు

న్యూయార్కుపత్రిక వ్యాఖ్య

న్యూయార్కు, ఆగస్టు 23:—

అమెరికాలో రష్యను రాయబారిగా నుండిన లిట్వినాపుగారిని ఆ పదవినుండి విరమించి రష్యాకు రావలసినదిగా స్టాలిను ఉత్తరువు చేసెను. ఈ విషయమై అమెరికాలోని న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిట్లు వ్రాయుచున్నది.

1939 సం॥లో లిట్వినాపుగారు రష్యాలో విదేశాంగమంత్రిగా నుండిరి. అప్పుడు వారు ఆ పదవినుండి తొలగింపబడిరి. ఆ నాడు ఆ పదవినుండి వారు తొలగింపబడినప్పుడే, జర్మనీతో రష్యా ప్రభుత్వము తటస్థంగా ఉండుటకు ఒక అవిరోధపత్రమును వ్రాసికొనియుండెను. నాజీలతో సఖ్యతి ఏర్పరచుకొనెను కనుక ఇప్పుడుకూడా లిట్వినాపు తొలగింపబడుటవల్ల రష్యాప్రభుత్వధోరణియందు అటువంటి మార్పు ఏదైనా జరుగనేమోయని యూహింపబడుచున్నది.

అటువంటి అభిప్రాయాలు ఇతరులకు కలుగగలవనే విషయం రష్యనుప్రభుత్వానికి కూడా తెలిసియుండవలెను.

ఇటువంటి సందర్భములలో లోకులు అమెరికనుప్రభుత్వమే రష్యాతో స్పష్టంగా నిష్కపటంగా వ్యవహరించుటలేదని చెప్పుకుంటూ ఉంటారు. రష్యాయొక్క అభిప్రాయోద్దేశములను గూర్చి లోకంప్రస్తావించదు. రష్యాకు అమెరికాకు మధ్య పరస్పరవిశ్వాసం లోపించియున్నది, అందుకు ఉభయులూ కారకులే. అమెరికాలోని రష్యా రాయబారియగు లిట్వినాపుగారుతొలగింపబడినతోడనే అమెరికాలో ఆ విషయమై ప్రజలెక్కువగా ప్రస్తావించుటను బట్టి చూడగా, రష్యా వ్యవహార సంబంధముల విషయములో అమెరికనులు నిర్లిప్తంగా లేరనియు ఆసక్తి ప్రసక్తికలవారైయున్నారనియు విదితమగుచున్నది.

బెర్లిను పై అత్యుగ్రమగు మిత్రవిమానదాడి

లండన్, ఆగస్టు 24:—

అర్ధరాత్రికి ముందు బ్రిటిష్ రాయల్ విమానదళం అధికసంఖ్యాకంగా బయలుదేరి బెర్లినునగరాన్ని ధ్వంసఘాళిచేసినట్టు అధికారులు ప్రకటించారు. ఇంతటి ఉగ్రమైనదాడిని బెర్లిన్ నగరవాసు లెన్నడూ చవిచూడలేదట.

నికోబార్ దీవులపై దాడి

శత్రుసామగ్రినాశకం బెబ్బ

న్యూఢిల్లీ, ఆగస్టు 24:—

అమెరికను విమానాలు ఆగస్టు 23 వ తేదీని కార్‌నికోబార్ దీవియందు యుండిన శత్రుసామగ్రినాశను బాంబుచేసెను. మూడు బాంబుదెబ్బలు మూటిగా తగిలెను. మరి మూడు బాంబులు దగ్గరగా వ్రేలెను. శత్రువు నష్టంటుకొని మండుచుండెను. ఒక చిన్న పడవకూడా యీ దాడిలో ముంచబడెనని తెలుస్తున్నది.

మధ్యబర్మాలో శత్రులక్ష్యాలు కూడా మన విమానాలు తీవ్రముగా బాంబుచేసి నుంటలు లేవివి.

మిటింగే వంతెనమీద మన మధ్యరకం బాంబర్లు జెబ్బతీయుటమూలమున ఆ వంతెన మధ్యభాగము ఎక్కువగా పాడయ్యెను. మన విమానాలన్నీ వైమానికులతో సహా భద్రముగా తిరిగివచ్చెను.

టానింబార్ దీవులపైదాడి

లండన్, ఆగస్టు 24:—

కొయి టానింబార్ దీవులందలి జపాను స్థావరాలపై మిత్రవిమానాలు విశేషముగా దాడులు సాగించెనని నేడు సైరతి పసిఫికు మిత్రకార్యాలయ ప్రకటన తెలిపెను.

మిత్రనౌకలు యిటీవల చురుకుగా వ్యవహరిస్తూ ఫిన్‌స్చ్‌ఫెనులో శత్రునౌకాస్థానమును మొట్టమొదటితొలి కడు సమీపమునుండి ఫిరంగులతో దెబ్బతీసెను. విమానాలు రేవుమీద బాంబులు పడవేసి ఎక్కువగా నష్టం కలిగించెను.

జర్మనీలో విప్లవపరిస్థితులు

దేశీయాంగమంత్రిగ హెర్. హెమ్లరు నియామకం

లండను, ఆగస్టు 24:—

జర్మనీ రహస్యపు పోలీసుదళం గెస్టపో నాయకుడు జర్మనీ దేశీయాంగమంత్రిగా నియమింపబడినట్లు వార్తలు వచ్చినవి.

ఈ నియామకముపై రూటరు ప్రత్యేక విలేఖరి ఈ క్రింది విమర్శ గావించుచున్నాడు:—

ఖార్కావు పతనంతో జర్మనీలో విప్లవపూరితమగు పరిస్థితు లేర్పడినవి. నాజీపార్టీ ప్రతిష్ట భగ్నమైనది. జర్మనీ సైనికస్థితిగూర్చి అధికారులు గావించుచున్న ప్రచారం ప్రజల నిరుత్సాహాన్ని లేశమాత్రమైన తగ్గింపజాలకున్నది. విదేశాలనుండి వచ్చు రేడియో వార్తలను వినినిజస్థితిని గ్రహింప జర్మనీప్రజ లుత్సాహపడుచున్నారు. రహస్యపు పోలీసుల కఠినశిక్షలకూడ, ఇట్టివారిప్రయత్నము నరికట్టజాలకున్నవి.

ఈ స్థితిలో జర్మనీప్రజలలో ఒకవిధమైన స్థిరత్వాన్ని స్థాపింప గెస్టపోనాయకుడు దేశీయాంగమంత్రిగ నియమింపబడెను. ఇతని శ్రార్యం ఐరోపాఖండంలో అందరికి విదితమైన విషయం. ఇట్టివానిని దేశీయాంగమంత్రిగ నియమింపవలసివచ్చుటవల్ల జర్మనీ అంతరంగస్థితి ఎంత ఆధ్వాన్నముగనున్నదో స్పష్టపరచుచున్నది.

బర్లిన్‌మీద నిన్న పడవేసిన బాంబుల బరువుబట్టి యింతటి దాడిగలదాడి యింతకు పూర్వం జరుగ దని రాయిటరు వైమానిక విలేఖరి తలచుచున్నాడు.

58 బాంబర్లు ఒక పోరాటవిమానం తప్పిపోయెను.

విశేషముగా దిగులుకొల్పిన దాడి

బర్లిన్ వాసులు విశేషముగా దిగులుతో కొట్టియుండిన దాడి నిన్న జరిగెను. కొన్ని వారాలుగా ఈ దాడికిగాను బర్లినువాసులు సిద్ధపడుచుండిరి. హాంబర్గు 7 దినాలలో సర్వనాశమైనదినిని యికర నగరాలుకూడా పాడవనేమోయని ప్రజలు దిగులుపడుచున్నారు. జర్మను ప్రభుత్వం బర్లినునుండి మారుతున్నదని వ్యాపించిన వార్తలబట్టికూడా ప్రజలలో భయము మరింత ఎక్కువైనది.

ఆర్. ఏ. యఫ్. విమానాలు ముఖ్యముగా బర్లిను మధ్యగా గుర్తిపెట్టి బాంబులు వేసెను. ఇంత ఉగ్రముగా మరెన్నడూ బర్లినునుదాడి జరుగలేదు. బర్లిను చవిచూచిన అత్యంత ఉగ్రమైన దాడులకంటె తీవ్రతలో యీదాడి ద్విగుణీకృతమై యుండెను. 15 నిమిషాలలో 1700 టన్నులకంటె ఎక్కువగా బాంబులను మన విమానాలు కురిపించాయి. అనేక ఫాక్టరీ భవనాలు నిప్పంటుకొని కాలుచుండుట కొనవచ్చెను. ఒక ప్రాంతమంతయు మంటలమయమై యుండెను. బ్రిటిషు వైమానికులకు ఆ మంటలు 200 మైళ్లదూరము వరకు కన్పించెను.

పాఠశాలలు ఖాళీచేయుటకు ఉత్తరవు

జూరిక్, ఆగస్టు 24:—

అపాయప్రదేశములందుగల అన్ని పాఠశాలలను, స్కూలు పిల్లలతోపాటు వారి తల్లులను ఖాళీచేయవలెనని జర్మను ప్రభుత్వం ఉత్తరవుచేసినదని "న్యూజూరికర్ టీటంగ్" అను స్విస్ పత్రిక తెలుపుచున్నది.

ఇటలీయను రైల్వేలపై బాంబులు

లండన్, ఆగస్టు 24:—

ఉత్తరఆఫ్రికా బాంబర్లు నిన్న భరుసగ అయిదవతోజున ఇటాలియను రైల్వేలను బాంబుచేసెను. శత్రు పోరాటవిమానాలు మన విమానాలను ప్రతిఘటించలేదు.

సమ్నరువెల్సు రాజీనామా ఇచ్చిరా?

వాషింగటను, ఆగస్టు 25:—

అమెరికాప్రభుత్వపు సహాయకార్యదర్శి సమ్నరువెల్సుగారు రాజీనామాఇచ్చిరనియు, రూజవెల్టుగారు క్విబెకునుండి తిరిగిరాగానే వారివిషయమై ఆలోచించెదరనియు వాషింగ్టను ఈవినింగుస్టారుపత్రిక ఒకవార్త ప్రకటించినది.

ఈ విషయమై పత్రికాప్రతినిధులు స్టేటు డిపార్టుమెంటు అధికారుల ప్రశ్నింప వారి విషయమై ఎట్టివ్యాఖ్యానము గావింపనిరాకరించిరి. కొన్నిదినముల విశ్రాంతికై మెలోనువగరానికి పోయిన వెల్సుగారిని పత్రికాప్రతినిధులు సందర్శించి ప్రశ్నించిరి. గాని వారుకూడ ఈవిషయమై ఎట్టిప్రశ్నోత్తరము ఇవ్వలేదు.

ఆరోగ్యముయొక్క పరిపూర్ణ రూపము

'శాంతి అశోక' నిరంతర సేవనము అమెయొక్క గర్భాశయ వ్యాధులన్నిటికి అమోఘమయిన జగదేక దౌషధము. అన్ని ఋతు దోషములకు, సంతాన శూన్యతకు, బలహీనతకు, సుఖ శిశు జననమునకు చాలుడు

శాంతి అశోక

అత్యుత్తమ గర్భాశయ రోగ నివారిణి

శాంతి కుటీరం, తణుకు, ప. గోదావరి

సోల్ ఏజంట్లు:—శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు

S A—K I, TG.

హావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సుమారు, ఆగ్గనైజర్లు ఇన్‌స్పెక్టర్లు కావలెను షరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-35)

FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

ప్రకటన

నూరవ నంబరు నూలులో జరీభుగడి చీరలు, కలరువారి, కళరళాలుగా 3 అం॥ నుంచి 6 అం॥ వెడల్పు పోన్ల బార్డర్లు గలవి 5 గజ॥ నుంచి 6, 7 గజ॥ పొడవు గల చీరలు గ్యారంటీ రంగులతో గజం రు. 2-4-0 మొదలు రు. 3-8-0 లో గలవు. డిటో పిల్కు, జరీ బార్డర్లు గజం రు. 3-8-0 మొదలు రు. 6-0-0 వరకు గలవు. ఒకదఫా పరీక్షించి చూడండి.

శి. లింగిశెట్టి,
జవళి వ్యాపారి కోయంబత్తూరు.
C. Lingi Chetty,

ఏలం అమ్మకము

ఆర్. చిదంబర మొదలియార్, ఆర్. అంబలవన మొదలియార్ యిన్‌సాల్వెన్సీ

పిటీషను నెం. 143 ఆఫ్ 1941.

మద్రాసు, పెద్దునాయకన్ పేట పాత జైలురోడ్డులోని నెం. 4, 5, 6 గల ఇల్లు స్థలము ది. 1943 సం॥ ఆగస్టు 30-వ తేదీ సోమవారం సాయంత్రం గం. 5 లకు సదరు ఆవరణలో మెసర్స్ ముత్రై అండ్ కో., ఆక్షనర్సుచే బహిరంగముగా యేలము వేయబడును.

ఇతర వివరములకు మెసర్స్ ముత్రై అండ్ కో., నెం. 5, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసునకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

నోటీసు

రవాణాలు ఏర్పాటు చేయుటలో రైళ్వేలకు తోడ్పడుటకుగాను, మద్రాసు బయటనుంచి, అమ్మకానికిగాని స్వంతముపయోగానికిగాని రైల్వేద్వారా పంటచేరుకును తెప్పించుకొనువారు యీదిగువ వివరములను 28-8-43 తేదీ లోపుగా, మద్రాసు కలెక్టరుగారికి తెలియజేయవలసియున్నది.

(1) పేరు, విలాసము.
(2) ఆగస్టునెలలో తాను తెప్పించుకొన్న వాగెన్ల మొత్తము.
(3) ప్రస్తుతము కాంట్రాక్టుల ప్రకారం. సెప్టెంబరుమాసంలో అతనికి చేరవలసిన వాగన్ల మొత్తము.
(4) వాగనులు లోడింగు చేయబడు స్టేషనుల పేర్లు, ప్రతి స్టేషనులో యెన్ని వాగనులు లోడింగు చేయబడునది. ఎం. అండ్ ఎస్. ఎం., రైల్వే, ఎస్. ఐ. రైల్వే. విడివిడిగా తెలుపవలెను.
(5) తర్వాత నెలకు, ప్రతి నెలా 15-వ తేదీన, యిట్టి స్టేట్‌మెంటు పంపుకోవలెను.
(6) కలెక్టరుగారు కోరునో, పదవ స్టేటుమెంటులను బలపర్చు కాంట్రాక్టులను కూడా పంపుకొనవలెను.
(7) ఈ స్టేటుమెంటులను పంపనిచో, తాము వాగనులకుగాను రైల్వే అధికారులకు పెట్టుకొనిన అప్లికేషనులను రాకరింపబడును.

మీ భవిష్యత్తు

పూర్తి వివరాలతో ఒక్క నంవత్సరమునకు రు. 3-0-0. జాతకచక్రంగాని, జననతేదీ వేళతోగాని, ఉత్తరం వ్రాయు వేళగాని వ్రాయండి. దశాంతర్దశలతో పూర్తి జాతకం రు 10-0-0 లు.

ప్రొఫెసర్ వి. కె. శర్మ,
శర్మ జ్యోతిషాలయం, విశాఖపట్నం

గింజలు తీసిన చింతపండు

సరకు సిద్ధముగానున్నది. నాణ్యమైన వెంబర్ పెట్టి సరుకు. 84 పౌండ్ల బుట్ట మదురు ఎఫ్. ఒ. ఆర్. కు రు. 20/- కనీసం ఒక బుట్ట తీసుకోవలెను. రవాణాకు, మద్రాసు సివిల్ సప్లయి కమీషనరుగారి పర్మిట్‌తో, ఆర్డరు పంపుకొనుడు.

వి. పశుపతి,
255, ఇస్టు మాడ్‌స్ట్రీట్, మదురు.



గంటలపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ బ॥ ఏకాదశి 1943 సం॥ ఆగస్టు 26 గురువారం

సూ॥ ఏ సా 5-31 ఆర్ద్రా మ 3-51 వర్జ్యం తె 4-59 ల 6-44 కు.

బు॥ ద్వాదశి ఆగస్టు 27 శుక్రవారం

సూ॥ ద్వా రా 7-15పుర రా 6-10 వర్జ్యం రా 8-0 ల 4-46 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ శ్రావణ బ॥ దశమి బుధవారము

రూజ్వెల్టు-చర్చిలు ప్రకటన

క్విబెక్‌నందు ఆంగ్లో-అమెరికను సమాలోచనలు ముగిసినవి. ఇదివరకటి సమావేశములు ముగిసిన వెంటనే, తమ సంప్రదింపుల ఫలితాంశముల గురించి ఉభయపక్ష నాయకులును గావించు ప్రకటనయందు చూచాయగ తమ నిర్ణయముల వెల్లడించెడివారు. కాని ఈ సారి మాత్రము రూజ్వెల్టు-చర్చిలుల సంయుక్తప్రకటనయందు ఇకమీద జపానుపై గూడ సంగ్రామము జోరుచేయబడు నని తప్పక నిర్ణయములను చూచాయగనైన వెల్లడించలేదు. యుద్ధవ్యూహమునకు సంబంధించి నంతవర కిట్టి గోప్యము నెవరును కాదనజాలరు. శత్రుమిత్రదేశములగురించియు, యోధోపారాష్ట్రముల పునర్నిర్మాణమును గురించియు, రష్యాతో సంప్రదింపవలసియున్న రాజకీయ విషయములగురించి గూడ, రూజ్వెల్టు-చర్చిలులు తమ నిర్ణయముల గూఢముగ నుంచుట సమంజసముగనే యున్నది. దీనిని వెల్లడించుటవలన గలుగు ప్రయోజనముకంటె ప్రమాద మధికము.

యుద్ధవ్యూహముతో బాటు సంగ్రామానంతరము ప్రపంచజాతుల ప్రతిపత్తిని గురించియు, స్వయంనిర్ణయసూత్రమును గురించియు రూజ్వెల్టు-చర్చిలు లీ సమావేశమున సంప్రదించుచుండినియు, దాని ఫలితముగ 'అట్లాంటిక్ చార్టరు'ను విపులీకరించి ప్రపంచమందన్నిప్రాంతములకును వర్తింపచేయుచు సమగ్రమగు ప్రకటన మరియొకటి గావింపబడునని యు గతవారము క్విబెక్‌నుండి, పలువిధములగు వదంతులు వ్యాపింపచేయబడెను. భారతంత్ర్యమున బడియున్న ఆసియాదేశములకు అమృతోపమానములగు నీ వార్తలు చాల ఆశల కల్పించెను. కాని రూజ్వెల్టు చర్చిలుల ప్రకటనయందీ విషయమై ఒక్కమాటయైన కనుపింపకపోవుట ఆసియాదేశములకు చాల నిరాశాభంగము గల్గించె, ననుటకు సందియము లేదు. ఆంగ్లో-అమెరికను నాయకులు ఈ విషయమై చర్చించి, భారతంత్ర్యదేశములకాశావహమగు నిర్ణయములగావించియున్నచో, వాని రహస్యముగ నుంచవలసిన అవసరమెద్దియు గనుపింపదు. యుద్ధవ్యూహనిర్ణయములు బయల్పడుచో ప్రమాదము సంభవించును. కాని ఈ విషయమై నిర్ణయముల వెల్లడించుచో, పారతంత్ర్యదేశములందలి ప్రజలందరకు మిత్రమండలిపై అభిమానము మరింత యధికమగును. కనుక వీని నెంతబాహాటముగ వెల్లడించిన నంతమంచిది. అది రూజ్వెల్టునకు గాని చర్చిలునకు గాని తెలియని విషయము గాదు. అట్టి అనుకూల నిర్ణయములు గావింపబడిన యెడల తమంత తామే వారానిర్ణయముల వెల్లడించి యుండెడివారు. అటు జరుగకపోవుటనుబట్టి, రూజ్వెల్టు-చర్చిలుల సంప్రదింపు లీవిషయమున నేమాత్రము ఫలప్రదము గాలేదను తలంపవలసియున్నది.

ఆసియాఖండమున జపానుతో సంగ్రామమును చురుకుగ సాగింపదలచిన ప్రస్తుత సమయమునగూడ, బ్రిటను — అమెరికాలు ఆసియాదేశముల భవిష్యత్తును గురించి మూకీభావము వహించుట వివేకము గాదు. జపానుఆసియాదేశము. జపానీయులు ఆసియా జాతులలోనివారు. ఆసియాలో తన స్వాతంత్ర్యమును గోల్పోని బలవంత మగు దేశము జపాను ఒక్కటే. అయినను, ఇండియా మొదలగు ఆసియాదేశముల గుండలి చైనా ప్రజలకు జపాను ఈ సంగ్రామమున విజయమందుట ఇష్టములేదు. అందుకు కారణము, జపానుపై ఈర్ష్యగాదు. అసూయగాదు. జపాను అన్యజాతుల స్వాతంత్ర్యము హరింపక తన స్వాతంత్ర్యమును మాత్రమును కాపాడుకొనుటతో సంతృప్తిపడి యూరకొనినచో, జపాను జోలికిపోవుట కెవరును ఇష్టపడి యుండరు. కాని, జపాను సైనికనాయకులు అటులగాక పాశ్చాత్యదేశముల వలెనే తాము గూడ, సామ్రాజ్యతృష్ణచే, పొరుగుదేశములపై బడి వాని స్వాతంత్ర్యము నపహరించుటకు ప్రారంభించిరి. అందుచే ఆసియా జాతులకు గూడ జపాను సామ్రాజ్యతత్వముపై నీయేవగింపు యేర్పడినది.

జపానుపై ఆసియాజాతుల ప్రతికూల్యమున కిదియే కారణము. వాని ఆసియాజాతులు నిరసించుచున్నది ఒక్క జపానీయ సామ్రాజ్యతత్వమును మాత్రమే గాదు. బిటిషు, ఫ్రెంచి, డచ్చిమొదలగు శ్వేతజాతుల సామ్రాజ్యతత్వమును గూడ వీరు సమముగనే నిరసించుచున్నారు. అందుచేతనే, రూజ్వెల్టు-చర్చిలులు, అట్లాంటికు చార్టరునందు "ప్రతిజాతియును తన కిష్టమగు రాజ్యాంగమును నిర్ణయించుకొనుటకధికారము గల దని"యు, ప్రజాస్వామ్యపరిపాలనాసిద్ధాంతమును రక్షించుటకు తామీ యుద్ధమున దిగుచుంటి మనియు, ప్రకటించినపుడు, ఆసియాజాతు లన్నిటియందును, అపరిమితోత్సాహము వ్యాపించెను. జపానుపై సంగ్రామ సంరంభము నధికమొనర్చదలచిన ప్రస్తుత సమయమున, చర్చిలు ప్రధాని ఆమోదముతో రూజ్వెల్టు అధ్యక్షుడు, అట్లాంటికు ప్రకటనను విపులీకరించి ఆసియాజాతులకు సంగ్రామాంత్యమును స్వాతంత్ర్యమును స్పష్టముగ వాగ్దాన మొనర్చియున్న యెడల, ఆసియాదేశములు ద్విగుణీకృతమగు ఉత్సాహముతో తోడ్పడియుండెడివి. రూజ్వెల్టు — చర్చిలు లీ విషయమును గుర్తింపకపోవుట శోచనీయము.

భారత అసెంబ్లీ శరత్కాల సెషను

ఢిల్లీ, ఆగస్టు 25:—

భారత అసెంబ్లీ శరత్కాల సెషను అక్టోబరునెల 26-వ తేదీని ప్రారంభమవుతుందని యిదివరకు సూచించారు. ఈ సెషను నవంబరు నెల 8-వ తేదీని ప్రారంభం కావచ్చును. కాని అక్టోబరునెల 26 వ తేదీని ప్రారంభం కాదని యిప్పుడు తెలిసింది. భారత శాసనసంఘాల సమష్టి సమావేశంలో కొత్త రాజప్రతినిధి వావెలు గారు ఉపన్యసించడానికి వీలుగావుండడం కోసమే అసెంబ్లీ తేదీలను మార్చారనిన్నీ, వావెలు ప్రభువు అక్టోబరునెల 18 తే రాజప్రతినిధి అధికారమును వహిస్తారనిన్నీ నవంబరు నెల 15 తేదీకు భారత శాసనసంఘాల సమిష్టి సభలో ఉపన్యసిస్తారనిన్నీ తెలిసింది.

టర్కీ యుద్ధంలో చేరవచ్చు

గ్రీసువైమిత్ర దాడి ఫలితం

అంకారా, ఆగస్టు 23:—

గ్రీసు, గ్రీసు చేరువనున్న దీవులపై మిత్ర విమానదాడులు జరుగుటవలన యిచట సంక్షోభములు కలుగుచున్నవి. మిత్రసేనలు గ్రీసును ఆక్రమించకల్గినచో టర్కీ యుద్ధంలో చేరునాయను సమస్య బయలుదేరుచున్నది. టర్కీ తాటస్థ్యం విడిచి యుద్ధంలో చేరుటకు అనుకూలం గా యీదిగువ కారణాలను తెలిసినవారు చెప్పుచున్నారు:—

టర్కీ మిత్రమండలితో చేరినచో ఇజిప్టు, సిరియా, ఇరాకులనుండి సేనలు త్వరగవచ్చి టర్కీపై జర్మనుసేనల దాడిని నిరోధించగలవు. గ్రీసులోని విమానాశ్రయాలు మిత్రులవశమయి బాల్కన్‌పై దాడిచేయు నౌకలకు విమానరక్షణ యొసంగుటకు వీలుండును.

(2) టర్కీ యుద్ధంలో చేరిన మిత్రరాజ్యంగా నుండినచో సంధిరాయబారాలలో తన స్వాతంత్ర్యం కాపాడుకొని పొరుగు రాజ్యాలకన్న మిన్నగ యెక్కువ పలుకుబడి కల్గియుండవచ్చును.

(3) రష్యాతోగల ఒడంబడిక ప్రకారం రష్యాతో యుద్ధం చేయరాదు కనుక 1940 సంవత్సరము ఇస్లాందుతో ఒడంబడిక గావించుకొన్నపుడు టర్కీ యుద్ధంలో చేరలేదు. కాని యిపుడు రష్యాకూడా ఇంగ్లండు అమెరికాలతోకలసి యుద్ధంచేస్తున్నది కనుక టర్కీ చేరుటకు ఆక్షేపణ లేకుండెడు.

(4) యుద్ధానంతరం బాల్కన్‌రాజ్యాల విభజనసమయమున టర్కీ పలుకుబడి అధికారం కలిగియుండుట అవసరం.

యుద్ధానకూలమగు కారణాలు యిన్ని యున్నను, టర్కీలో శాంతిప్రియుల బలం కూడ అధికంగానేయుండి. వారు యుద్ధానంతరపరిస్థితులసంగతి యెట్లున్న యిపుడు తటస్థంగా నుండాలనే కోరుదురు.

చర్చిలు వాషింగుటను పోవును

క్విబెక్కు సభ యింకను జరుగుచుండును

క్విబెకు, ఆగస్టు 24:—

బ్రిటిషుప్రధాని చర్చిలుగారు క్విబెక్కునుంచి వాషింగుటను నగరమునకు పోయి అచటినుండి లండనుకు పోవుదురు. శనివారం వరకైనా చర్చిలుగారు కెనడాలోనే ఉంటారు. శనివారంనాడు ఆయన రేడియోలో ప్రసంగించెదరు.

బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఆంథొనీ యీడెనుగారు కూడా ఇంగ్లాండుకు పోదురు. నుండు వాషింగుటనుగనగరానికి వెళ్లెదరు రూజువెల్టుగారు క్విబెక్కునుండి అట్లాంటాకు జేళ్లెదరు.

రూజువెల్టుగారు క్విబెకు వదలుటలో క్విబెక్కులో జరుగుచున్న ఆంగ్లో అమెరికను యుద్ధసమాలోచనలు వెంటనే ముగియవనియు కెనడాకు సంబంధించిన వ్యవహారకాండయంతయును ముగిసినట్లుగ మాత్రమే పరిగణింపవలెననియు విషయజ్ఞులు అభిప్రాయం తెలుపుచున్నారు. మరల సమాలోచనలు వాషింగుటనులో జరుగును.

యీ యుద్ధసమాలోచనలభేదను ఇంకను సాగించుటకై ఏర్పాట్లుచేయుటకు అమెరికాప్రభుత్వ ప్రచురణశాఖా మంత్రియగు బ్రెండనుబ్రాకనుగారు వాషింగుటను నగరమునకు పోవుచున్నారు.

కర్నలు నాక్సుగారి రాక

క్విబెక్కుసభకు అమెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాశాఖా కార్యదర్శి యగు కర్నలు నాక్సుగారు సోమవారము నాడు వచ్చిరి. ప్రెసిడెంటు రూజువెల్టు మంత్రివర్గములోని ముగ్గురు కార్యదర్శులు ఇంతకరకు క్విబెక్కు సభకు విచ్చేసిరి.

డెన్మార్కులో విధ్వంసకచర్యలు

ఆరు పట్టణాలలో ఎమర్జెన్సీ పరిస్థితి ప్రకటన

లండన్, ఆగస్టు 24:—

డెన్మార్కులో విధ్వంసక చర్యలెక్కువగనున్నవి. ప్రజలలో జర్మనులపట్ల ప్రాతికూల్యతనుపెరిగిపోతున్నది. ఈ కారణమున ఆపట్టణాలలో ఎమర్జెన్సీ పరిస్థితిని అధికారులు ప్రకటించియున్నారు. భూగర్భశ్రేణి క్రితం డేనిష్ విధ్వంసకులు అనేక పేల జర్మను తుపాకులను కోపెన్‌హేగను నందు గిడ్డంగులనుండి రహస్యముగా కొంగలించారని యీవార్తలు దెలుపుచున్నవి. ఒక విద్యుచ్ఛక్తి స్టేషను నాశనమొనర్చిరి. జర్మను డేనిష్ సైనికులకు అక్కడక్కడి కొట్లాటలు జరిగినవి 15 జర్మనులు, అనేకమంది డేనులు చనిపోయిరి.

ఒడెన్సులో యిట్టి అల్లరులలో ఒక జర్మను ఆఫీసరు తప్పించుకొనేందుకు వీలులేక మరణించెనని వార్తలు తెలిపెను.

తిరువాన్కూరు సంస్థానంలో రేషనింగు

తిరువాన్కూరు, ఆగస్టు 24:—

తిరువాన్కూరు సంస్థానంలో పరిపంటవల్ల ఒక సాలుకు నికరం 250000 టన్నుల బియ్యం లభిస్తాయి. సంస్థానంలోని ప్రజలందరికిన్నీ మొత్తంమీద కనీసపక్షం సగటున 617000 టన్నుల బియ్యం కావలెను. 367000 టన్నుల బియ్యము యితర స్థలాలనుంచి వస్తేగాని ప్రజలందరికీ బియ్యం సరిపోవు. ఈ బియ్యమంతా యిదివరకు మదరాసు ప్రెసిడెన్సీనుంచిన్నీ బర్మా సయాము దేశాలనుంచిన్నీ వస్తూవుండేది. ఇప్పుడు సంస్థానంలో లభిస్తున్న బియ్యము ప్రజలకందరికిన్నీ లభించేలాగు చెయ్యడానికి త్వరలోనే యీ సంస్థానమందంతటను రేషనింగు ఆర్డరును అమలుజరుపడానికి సంస్థానం అధికారులు నిశ్చయించారు. భూస్వాములు వ్యవసాయదారులు సంస్థానంవారు నిర్ణయించినఎస్టిమేటులసర్వేసులు మొదలైన వారికి తప్ప తక్కిన ప్రజలందరికిన్నీ అన్ని తెగలవారికిన్నీ వ్యక్తులకున్ను సముదాయలకున్ను సంస్థానాలకున్ను బియ్యము రేషనింగు ముఖ్యపద్ధతి ఒక్కటేగానే వుంటుంది" అని యీ వారిపొద్దున్న సంస్థానం అధికారులు ప్రకటించారు.

ఒరిస్సాలో ఉచితభోజనశాలలు

కటక్, ఆగస్టు 22:—

ఒరిస్సాలో ముందుకొనకం, కష్టపు రోజులు రానున్నవని యెంచి, చిన్నగాళ్లకు ఆయాజిల్లా కేంద్రాల్లోనూ, ఇతరస్థలాల్లోనూ ఉచిత భోజనశాలలు నిర్మించటానికి ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించారు. ఇందుకుగాను రూ 30/- వేలు మంజూరు చేశారు. ఉదారుల విరాళాలు గూడా చేరుస్తారు. ఈ ముప్పైవేలు అన్ని జిల్లాలకు సమంగా పంచుతారు.

మదరాసు రేషనింగు విధానము

ఎగుమతుల గూర్చి మతవిధుల గూర్చి పునరాలోచన

మదరాసు, ఆగస్టు 25:—

మదరాసులోని రేషనింగు విభాగంగూర్చి అడ్వైజరు ఎస్. వి. రామమూర్తిగారు నిన్న ఉదయం కొన్ని ప్రజాసంస్థల ప్రతినిధులతోను, ఉద్యోగులతోను చర్చించిరి.

మేయరు తాడులింగమదల్యారు, డి. బి. సర్ ఎస్. గోపాలస్వామయ్యంగారు, అబ్దుల్ హమీదుఖాను, సివిలు సప్లయిసు డిప్టీకమిషనరు పి. సుబ్బరాయు, ఆర్. ఎం. సుందరం, రేషనింగుఆఫీసరు సెల్వనాయగం గార్లు సభకువచ్చిరి. రేషనింగు అమలుజరిపే విధానం గూర్చి సభ్యులకుగల సందేహాలు తెలుపబడెను. వాటన్నింటికి ఉద్యోగులు సమాధానాలు చెప్పిరి.

మతవిధులకు విహాహాలకు శ్రాద్ధాలకు మున్నగువాటికి అధికంగా బియ్యం యిచ్చుటగూర్చియు, తదితర విషయముల గూర్చియు ప్రభుత్వమువారు బాగుగ విచారణచేసి నిర్ణయింపనున్నారని తెలియుచున్నది.

స్వంతపొలాలనుండి బియ్యం తెప్పించుకొనే పెర్మిటులగూర్చి ప్రభుత్వం వారు ఇంకను ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం ఎ. ఆర్. పి. వారు లెక్కలు తీసినపుడు పెర్మిటులు లేనివారందరికి రేషను కార్డులు ఒసంగబడినవి. ఇటీవల దిగుమతి పెర్మిటులు పైజిల్లాల కలక్టరులు యెన్నియిచ్చిరో సమాచారం తెలుప మదరాసు రేషనింగు ఆఫీసరు కోరియున్నారు.

మదరాసు నివాసులకు వెలుపలజిల్లాలలో బియ్యంలోటు జిల్లాలలో ధాన్యమున్నప్పటికి అక్కడనుండి స్వంతబియ్యం తెప్పించుకొన పెర్మిటులు యిమ్మని ప్రజాప్రతినిధులు కోరిరి. ఆ విషయంగూడ ప్రభుత్వము ఆలోచనలో నుంది.

ఇదివరకు తాడేపల్లిగూడెంనుండి వచ్చిన ఉప్పుడుబియ్యం వాసన వేసి, సరకు పాడుకలేనందున యికముందు పచ్చిబియ్యం తెల్లూరునుండియు, ఉప్పుడు బియ్యం తంజావూరునుండి మాత్రమే తెప్పించుటకు ఏర్పాటులు చేయబడినవని తెలియుచున్నది.

1943 సం॥ లో రిజిస్టరయిన ఉద్యోగ సహకార సంఘములకు బియ్యంబస్తాలు యిచ్చుట రేషనింగు విభాగంలో ప్రస్తుతం నిలిపివేసిరి. కాని ఈవిషయం పునరాలోచన జరుగుచున్నదని తెలియుచున్నది.

రేషనింగుకార్డుల పంపకం చాలవరకు పూర్తిఅయినది. దేవాలయములందు, మసీదులందు చర్చిలందు వాడుకొనే బియ్యం కొరకు రేషనుకార్డులు యివ్వ నిశ్చయించినట్లు తెలుపబడెను.

నేటిరాత్రి నగరంలోనున్న యిండులేని వారందరికి పోలీసుస్టేషనులవద్ద జమచేసి రేషనుకార్డులు యిస్తారు. బిచ్చగాండ్రు యిండ్లులేని పేదవారుగ లిఖించి కార్డులు యివ్వబడుననియు, యిపుడు గృహస్తులకిచ్చు 2½ ఆశాకు కొట్లలో ముప్పైవారికి మామూలుగా బిచ్చంవేసే అవకాశం ఉండునని అధికారులు ఎంచుచున్నారు.

తిరువాన్కూరు సంస్థానంలో రేషనింగు

తిరువాన్కూరు, ఆగస్టు 24:—

తిరువాన్కూరు సంస్థానంలో పరిపంటవల్ల ఒక సాలుకు నికరం 250000 టన్నుల బియ్యం లభిస్తాయి. సంస్థానంలోని ప్రజలందరికిన్నీ మొత్తంమీద కనీసపక్షం సగటున 617000 టన్నుల బియ్యం కావలెను. 367000 టన్నుల బియ్యము యితర స్థలాలనుంచి వస్తేగాని ప్రజలందరికీ బియ్యం సరిపోవు. ఈ బియ్యమంతా యిదివరకు మదరాసు ప్రెసిడెన్సీనుంచిన్నీ బర్మా సయాము దేశాలనుంచిన్నీ వస్తూవుండేది. ఇప్పుడు సంస్థానంలో లభిస్తున్న బియ్యము ప్రజలకందరికిన్నీ లభించేలాగు చెయ్యడానికి త్వరలోనే యీ సంస్థానమందంతటను రేషనింగు ఆర్డరును అమలుజరుపడానికి సంస్థానం అధికారులు నిశ్చయించారు. భూస్వాములు వ్యవసాయదారులు సంస్థానంవారు నిర్ణయించినఎస్టిమేటులసర్వేసులు మొదలైన వారికి తప్ప తక్కిన ప్రజలందరికిన్నీ అన్ని తెగలవారికిన్నీ వ్యక్తులకున్ను సముదాయలకున్ను సంస్థానాలకున్ను బియ్యము రేషనింగు ముఖ్యపద్ధతి ఒక్కటేగానే వుంటుంది" అని యీ వారిపొద్దున్న సంస్థానం అధికారులు ప్రకటించారు.

శ్రీ కృష్ణుడు - కళాసృష్టి

శ్రీకృష్ణజయంతి సందర్భంలో ఉపన్యాసాలు

విశాఖపట్నం, ఆగస్టు 25:—

ఆంధ్ర విజ్ఞానసమితివారు రాయపేటలోగల సభాభవనంలో నిన్న కృష్ణజయంతి జరిపారు. ఆ సభకు శ్రీ భావరాజు వెంకట కృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ జొన్నలగడ్డసత్యనారాయణగారు 'కృష్ణుడు - కళాసృష్టి' అనే విషయాన్ని గూర్చి ఉపన్యసించారు.

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు

కృష్ణజయంతినాడు భారతావనియంతయు మధురమై, ద్వారకయై, గోకులమై, బృందావనమై మిలమిల్లుచుండును. శ్రీకృష్ణుడు దివ్యదివ్యధీశుడు. స్థితప్రజ్ఞుడు. సిద్ధబుద్ధనిత్యానందఘనుడు. ఆదర్శకళోపాసకుడు. కృష్ణమహత్త్వము తెలియవలె నవిన భగవద్గీతయందు మునుగితీలీదవలెను. మన విద్యార్థులకు బైబిలును బోధింతురుగాని భగవద్గీత బోధింపకపోవుట శోచనీయము. శ్రీకృష్ణుడు కురుక్షేత్రమున, ధర్మక్షేత్రమున, కర్మక్షేత్రమున అర్జునకు ఉపదేశించిన సత్యవ్రతము, ఆనందవ్రతము, కర్మసిద్ధాంతము పాశ్చాత్యులకు సయితము నచ్చెరువు కల్గించినది. అందలి గంభీరతత్త్వమును వారునూ గుర్తించి స్తుతించిరి. కృష్ణుడు ఒకడా పెక్కురా అను విమర్శ మరచి ఆధ్యాత్మదృష్ట్యా చూచిన, ఒక్క కృష్ణుడే మనకు ప్రత్యక్షమగును. అవతారములన్నిటియందును కృష్ణావతారము విలక్షణమైనది. ప్రేమ పరిణామము నొందినది. కృష్ణుడు కనీంద్రుడై మురళి ధరించి సంగీతము-కళ-మతము, మానవ జీవితములకు గల అంతర్సంబంధమును వ్యక్తీకరించినాడు. 'పరిత్రాణాయ సాధూనాం...సంభవామి యుగేయుగే' అని అతడు భగవద్గీతలో తెలుపుటవల్ల శ్రీకృష్ణుడు శాంతిస్థాపనార్థము తిరిగి అవతరించగలడు.

శ్రీ వెంకటకృష్ణారావుగారు

ఆధ్యాత్మిక దృష్ట్యాగాక, చారిత్రక దృష్ట్యా కృష్ణుడు ఒక వ్యక్తికి అతీతమైనవాడవాలి. ఈ విషయంలో నేనింకా సంశయాత్ముణ్ణిగానే ఉన్నాను. బ్రహ్మాండపురాణము, విష్ణుపురాణము, భాగవతం మొదలగునవాటియందు వర్ణింపబడిన కృష్ణుడు, బాలకృష్ణుడు, వాసుదేవకృష్ణుడు, కృష్ణుడు కృష్ణుడు ఇత్యాది అవస్థలకు చెందినవాడై యున్నాడు. రామావతారమునందు ఋషులకు గానించిన వాగ్దానము ననుసరించి 16 వేల గోపికల రమింపజేయుటకు సమ్మోహనాంగుడైన జగన్మోహనమూర్తి శ్రీకృష్ణుడు అవతారమెత్తినాడు. కృష్ణకళ ఈతని కళోపాసకులకు శృంగారమునకు నుచ్చు. శ్రీకృష్ణుడు అలంకారప్రియుడు-రసజ్ఞుడు. మోహనరాగమును మురళిపై మ్రోయించి, వారందరునకు సంగీతమునుపదేశించినవాడీతడే. సత్యభామాదులైన 8 మందు గురు భార్యలను వివాహమాడెను. భారతకృష్ణుడు, రాజయోగి, రాజ్యాంగవేత్త సంధిని చెడగొట్టి సంగ్రామమును సాగించి ఇతని మేధాశక్తి అపారమై యుండవలెను. పురాణాలన్నీ సేకరించిన వ్యాసమూర్తి, దశావతారములలో బలరాముణ్ణే అవతారపురుషునిగా చెప్పినాడు గాని, శ్రీకృష్ణుని చెప్పలేదు. ఉపనిషత్తులు, వేదాంతసారము భగవద్గీతయందున్నవి. దానిని వర్తమానమునకు, వెయ్యేళ్లనాటికి గూడా అన్వయించుకొనవచ్చును. నారాయణస్తవం, సామవేదం శ్రీకృష్ణునికి ప్రియమైనవి. అతడు మురళిపై సామవేదమును ఆలాపించుచుండెడివాడు. అట్టి మహాత్ముని సంస్మరణదినము మనకు పర్వదినము.

శ్రీ కె. శ్రీరామమూర్తిగారి అభివందనాలతో సభ ముగిసింది.

యుద్ధమోటారుల ఊరేగింపు

మదరాసులో జరుగుచున్న యుద్ధం స్వేసుల ప్రదర్శనమునకు ముందుగ సాయుధ మోటారులు, టాంకులు, కారియర్సు మున్నగువాని ఊరేగింపు శుక్రవారం జరుగును. ఉదయం 8-30 గం ఈబండ్లన్నిన్ని బిలండు గ్రాండ్ వద్ద జరిగూడి వెలింగుడను స్టాచు, బాక్సి గార్డుహోడు, స్టాన్లీ వాయిడక్టు, జవరలు ఆసుపత్రిరోడు, ఈవెనింగు బజారు, చీనా బజారు, పారిసు కార్నరవరకు పోయి నిలచును. భారతీయసైన్యం, నౌకావిమాన దళములు, పోలీసు, రెడ్‌క్రాసు, స్త్రీలదళం, సివిలు డ్రెయినీలు, ఎ. ఆర్. పి. దళములన్నియు ఇందు పాల్గొనును. మదరాసు గార్డులు పోలీసు బాండు ముందునడుచును.

యుద్ధం సర్వీసుల ప్రదర్శనం రేడియో ఉపన్యాసం

మదరాసులో 27 వ తేదీన ప్రారంభింపనున్న యుద్ధం సర్వీసుల ప్రదర్శనం సందర్భమున నేటి రాత్రి 9-45 గం. వింగు కమాండరు ఎల్. సాఫీగారు ఇంగ్లీషులో మదరాసు రేడియోనుండి ఉపన్యసింతురు.

మదరాసు ప్రభుత్వ మహమ్మదీయ కళాశాల రజతోత్సవం సందర్భమున జరుగుచున్న ఇస్లాము విజ్ఞానం చరిత్ర ప్రదర్శనం గూర్చి డా॥ హమీదాలిగారు రాత్రి 9 గం. మదరాసు రేడియోనుండి ఉపన్యసింతురు.

ఇంగ్లీష్‌ఛానల్ ద్వారా యూరోపుపై దాడి

యుద్ధతంత్ర విమర్శ

ఇంగ్లీషుఛానలుద్వారా యూరోపుపై దాడి సులువు విషయమై మంచి చెడ్డలను వివరిస్తూ పి. యం. పత్రికలో (న్యూయార్కు) వ్యాసం ఈదిగువ ప్రకటింపబడినది.

ఐరోపాఖండంపైకి దండెత్తిపోవాలంటే ఇంగ్లీషు ఛానల్‌మార్గం చాలా అనుకూలమైంది. అందుకు ముఖ్యంగా క్రింద నావల వారధి, పైన పోరాటవిమానాల భద్రతకుణ అగత్త్యం. ఛానల్ ప్రాంతాన ఐరోపాతీరాన ఉండే కుడ్యనిర్మాణం అపూర్వమూ అభేద్యమూ అయినది. అక్కడ దిగాలెనంటే చరిత్రలో అసామాన్యమైన సాహసచర్యగ పరిగణించవలసిందే. నెదర్లాండ్సు చర్చిల్ల మధ్యగ విడియవలెనంటే 12 చోట్లు ఉన్నాయి. రహదారులు చాలాదగ్గర. పోరాటవిమానాలు, నౌకలు సులభంగా దండెత్తవచ్చు. బెల్జిక్ కిది అతిదగ్గరదారి. నార్వేకంటె సూర్యం సుగమమైంది. ఫ్రాన్సులో దింపినచేనకు ఆకాశంనుంచి విమానాలపై ఆయుధాలు చేరవేసి ముఖ్యసేనకు అండగ మంచి చేనల నిర్మింపవచ్చు. డిప్పెపైచేను జరిపినపుడు తీర ప్రాంతరక్షణల వివరాలు బాగా తెలిసివచ్చినయ్. వాటిని పురస్కరించుకొని చక్కగ దిగటానికి వ్యూహాలను రచించుకోవచ్చు.

ఆకస్మాత్తుగా పోరాటవిమానాలను బ్రహ్మాండంగా పైనపంపి క్రింద బ్రెస్టు ప్రాంతాన నౌకలు సేనలు ఎదుర్కొంటే శత్రువును పాదాక్రాంతం చెయ్యవచ్చు. సంతతమూ సైనిక సరఫరా చేస్తూ ఉంటే జయంమాట నిశ్చయం. శత్రుతీరాన్ని ఒకచోట దూసుకుపోవటమే మంచిలక్ష్యం.

పటాల్లో కనిపించేటంత చదునుగా ఫ్రెంచితీరం లేదని డిప్పెదాడివల్ల తేటతెల్లమైంది. చాలాదూరం గుట్టలమయం. మనసుంత సూక్ష్మంగా త్వరితంగా దాడిసలుపసంకల్పించామో శత్రువుగూడా అదేధోరణిలో మనల తరుమటానికి వెనదీయడు.

ఐరోపాపై అనేకవైపుల దాడిచేసినట్లు ఇంగ్లీషుఛానల్‌నుండా దూ

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతిదారుఢ్యము కలిగించును. సీసా 1-కి రు 3/-పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

జ్యోతిషాచార్య

ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారు

నవెంబరునెలలో రాయలసీమ పర్యటనము సల్పుదురు. కడపజిల్లాలో ప్రారంభం. ప్రోగ్రాం త్వరలో వెలువడును.

క్షయరోగ సంజీవిని

భారత ఆయుర్వేదఫార్మసీ, ధర్మవరము (అనంతపురంజిల్లా)

నిరాశకు చోటులేదు. అన్ని క్షయములను మాన్పును

నూటికి నూరుపాళ్లు గుణమిచ్చినది. బంగారు మూల్యములు పెడలగునని చేరినయోషధము 10 దినాలకు రు. 25లు 20 ది. రు. 45; 30 ది. రు. 65 లు 40 ది. రు. 80 లు. అర్డరుతో 1/4 అడ్వాన్సు పంపవలెను. ఔషధముతోపాటు వివరములు తెల్పబడును.

భిషక్చిరోమణి షేక్ ముస్కీన్ వలీసాహెబ్.



10 సంవత్సరములు గ్యారంటీ. 300 లకు మించిన జైన్లుగల క్యాటలాగు ఉచితముగా పంపబడును

బి.ఎ. అంబర్ అండ్ సన్స్ 157 గిర్గాం రోడ్డు బొంబాయి

Opp. మెజస్టిక్ సినిమా (A. P.) - బొంబాయి 4.

పట్టుగుండీలు: 4 గుండీల సెట్టు రు. 4-4-0.

ఏజెంట్లు కావలెను.



బందరులో అధిక ఆహారోత్పత్తి

'మహంతి' వంటకాల్ప ప్రారంభోత్సవము

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, ఆగస్టు 22:—

బందరువద్దయున్న చిలకలపూడి, కీర అగ్రహారములు బంజరుభూములు పనూరు ఒక వెయ్యి ఎకరములను ఆహారోత్పత్తి స్కీముక్రింద సాగుచేయుటకుగాను బందరు రైలువద్దయున్న జేసన్ నుండి వంటకాల్పను త్రవ్వినదాని ప్రారంభోత్సవమును కృష్ణా జిల్లా కలెక్టరుగారైన రావుబహద్దూరు శ్రీ కె. మహంతిగారు 20 వ తేదీ సాయంకాలము, అధికారులు, ప్రముఖుల యెదుట జరిపిరి.

శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు అతి శీఘ్రకాలములో తలవని తలంపుగా ఈ వంటకాల్వ కడూరుగుటకు శ్రీ మహంతిగారు చేసినకృషికి కృతజ్ఞతావందనము లర్పించుచూ సముద్రపుహద్దులోయుండి శిథిలమైపోయిన వెలితులకట్టను తిరిగి పోయించినదేగాని నూతన వంటకాల్వ ప్రయోజన ముండదని విన్నవించిరి. శ్రీ మహంతిగారు రైతులకు కృతజ్ఞతలర్పించూ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు శ్రీ మోచర్ల సత్యనారాయణమూర్తిగారు, పబ్లిసిటిజన్ ఆఫీసరుగారును ఉదారతను చూపి చేసినకృషియే తా మందరను నిచ్చటకు చేర్చెననియూ, రైతు, తా మందరు ఎగ్జిక్యూటివు ఇంజనీరుగారికి కృతజ్ఞతావందనము లర్పించవలసియున్నదనిరి. కాల్వవద్దనుండి రహదారి బంగళాకు చేరినతర్వాత, చిలకపూడి, కీరఅగ్రహారంరైతులు అల్పాహారవిందొసగిరి.

బందరు పట్టణ విద్యార్థి మహాసభ

బందరు, ఆగస్టు 22:—

బందరుపట్టణ విద్యార్థిమహాసభ నిన్నటి రోజున బృందావనహాలునందు డా॥ రా॥ అచ్యుతరామయ్యగారి అధ్యక్షతన జరిగెను. శ్రీ కాట్రగడ్డ వెంకటప్పయ్యగారు పతాకోన్నతము జరిపిరి. శ్రీ జి. రాధాకృష్ణమూర్తిగారు సభ ప్రారంభోత్సవము జరిపిరి. కార్యదర్శి శ్రీ యం. లక్ష్మీపతిగారు గత సంవత్సరపు రిపోర్టును నివేదించిరి. అధ్యక్షుని రిమార్కులతో సభముగించుచూ ఈ దిగువ తీర్మానములు ఆమోదింపబడెను.

(1) జాతీయరక్షణకు ప్రభుత్వమువారు రాజకీయనాయకులందరిని విడుదలచేసి అహరహదార్థముల (అధికోత్పత్తికి పాటుపడవలెననియు (2) విద్యార్థుల సౌకర్యార్థము ప్రత్యేకముగా కాగితములు, కిరసనాయిలు సప్లయి కిడిపోలు పెట్టవలెననియు సభవారు ప్రభుత్వమును కోరిరి. (3) రెడ్ ఆర్మీ, ఇండియన్ ఆర్మీ వారును రష్యాలోను, ట్యూనీషియాలోను గెలుపొందినందుకు వారిని సభవారు అభినందించిరి.

గుంటూరుజిల్లాలో వరివంటకు చీడపురుగు

బాపట్ల, ఆగస్టు 22:—

గుంటూరుజిల్లా రైతుసంఘం అధ్యక్షులు ఇట్లు వ్రాయుచున్నారు:—

గుంటూరుజిల్లా పల్లపుప్రదేశంలో వరి పైరును పచ్చటిబిళ్ళపురుగు కీటికంటకొట్టి నష్టముంది. ఇప్పటికి గుంటూరుతాలూకా చలపాడు, బాపట్లతాలూకా జూపూడి, బాపట్ల మొదలగు గ్రామాలనుండి యీ పురుగు కొట్టివేయుటవల్ల రైతులకు నష్టము గలిగిందని జిల్లారైతుసంఘమునకు తెలియవచ్చింది. జిల్లారైతుసంఘము, వ్యవసాయశాఖాధికారులకు ఈ విషయము తెలియపరిచి యిందుకు నివారణోపాయములను తెలుపవలసినదిగా కోరింది. ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసికొని దీనిని నివారించుటకు పరిశోధనలు చేసి తెలుపుటేగాక, ఇందుకు రైతులకు అవసరమయిన సహాయంచేయాలి.

ఆయుర్వేద ప్రచారము

ఏలూరు, ఆగస్టు 20:—

ఆయుర్వేదమున సూచింపబడిన ఆరోగ్య విధానముల విషయము ప్రచారముచేయు నిమిత్తము గత బుధవారము హిందూ యువజనసంఘభవనమున శ్రీ దివాన్ బహదూర్ మోతే గంగరాజు జమీందారుగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడెను. సభయందు ఆంధ్రాయుర్వేద వైద్యమండలి అధ్యక్షులు శ్రీ వి. టి. వెంకటరామానుజస్వామిగారు, శ్రీ ఆచంట లక్ష్మీపతిగారు, శ్రీ డా॥ మల్లాది రామమూర్తిశాస్త్రిగార్లు ప్రసంగించిరి.

డా॥ లక్ష్మీపతిగారి సూచనపై శ్రీ గంగరాజుగారిచే నడుపబడుచున్న గాంధి జాతీయ విద్యాలయంలో ఆయుర్వేద శిక్షణ తిరగబడులను పునరుద్ధరింప శ్రీ గంగరాజుగారు వాగ్దాన మొసగిరి.

ప్రాచీనకవుల రచనలు

ఆధునిక విజ్ఞానాభివృద్ధికి దోహదములు కావు

బందరుసాహిత్యసభలో ప్రసంగాలు

(మా విలేఖరుల వద్దనుండి)

బందరు, ఆగస్టు 22:—

బందరుపట్టణ వైజ్ఞానిక మహాసభ ఈ రోజున బృందావనహాలులో శ్రీ తెన్నేటి సూరిగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ పాటిబండ మాధవశర్మగారు సభాప్రారంభోత్సవము జర్పుచూ విజ్ఞానము అనుభవము, శోధనలవల్ల సంపాదించవచ్చునని. డా॥ కే వెంకట్రామశర్మగారు మాట్లాడుచూ, పనిమూలవల్ల విజ్ఞానాభివృద్ధి కలగుటకు అవకాశమున్నదనియూ, ప్రస్తుతమువచ్చు ఫిలుముల ద్రవ్యార్జనకేగాని విజ్ఞానాన్ని పెంపజల్లుటకు ఏర్పడలేదనిరి. శ్రీమునిమాణిక్యం వరసింహరావుగారు మాట్లాడుచూ, విద్యార్థులకు విజ్ఞానము అనుభవము అవసరే లేదని నిరూపించిరి. అధ్యక్షులు నాట్యకళగూర్చి ఉపన్యసించిరి.

సాహిత్యసభ

ఆంధ్ర నవ్యసాహిత్య పరిషత్ వారి బందరుశాఖవారి అధ్వర్యమున ఈరోజు ఉదయం శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారిఅధ్యక్షతన శ్రీ పాటిబండ మాధవశర్మగారు "కావ్య ప్రయోజనము" అను విషయమై ఉపన్యసించుచూ పెద్దన పోతన మొదలగు ప్రాచీనకవులగ్రంథములు రాబాబరణ పాండితులకే ఏర్పడి విజ్ఞానాభివృద్ధికిగాని, సంఘమునుముందుకు సాగించుటకు గాని పీలలేకుండ చేసినవనియు అట్టి శవగ్రంథములను ఆదర్శముగా పెట్టుకొని అట్టిపద్ధతులనే అనుసరించుట కవులకు వ్యక్తులకు స్వేచ్ఛగా అభిప్రాయములు చెదజల్లుటకు వీలులేకపోవుచున్నదనియూ, అట్టికావ్యములు ఛందస్సు వ్యాకర్ణసూత్రములచే కట్టుబడి భావములు సామాన్యప్రజలకు తెలియనంతలు యున్నదనుచూ, ప్రాచీనకవులను వారిగ్రంథములను ప్రజలు గౌరవించి ఈ కాలమునకు తగినట్లుగా కావ్యములు వ్రాయవలెనిరి.

అధ్యక్షులు సభను ముగింపుచూ, ఉపన్యాసకులు ప్రాచీనకవుల వారి కావ్యముల గురించి చేసిన రిమార్కులు విసాదకరముగా యున్నవనియూ, ఛందస్సు వ్యాకర్ణ నియమములు లేని కావ్యము కావ్యమే గాదనియూ అట్టి నియమముల అనుసరించుచూ కాలమునకు కావలసిన గ్రంథములను వ్రాయుట సమంజసమనియు అభిప్రాయమిచ్చి, ప్రాచీన కవుల జీవితములు వారి గ్రంథరచనలను క్లుప్తముగా నాట్లు వాట్యాములలో రచించిన నవ్యసాహిత్య పరిషత్ వారు ఆంధ్ర లోకమునకు మహోపకారము చేయగల్గుదురని ఆశించిరి.

వీరాల హైస్కూలు విద్యార్థులకు హాస్టల్ నిర్మాణం

చీరాల, ఆగస్టు 23:—

చీరాల హైస్కూలు విద్యార్థుల వసతికై గుంటూరు జిల్లాబోర్డువారు పాతహైస్కూలు భవనములో హాస్టల్ ఏర్పాటుచేసిరి. శ్రీయుత పూటుకూరి రామయ్యశ్రేష్ఠిగారు సదరు హాస్టల్‌కు గావలసిన 400 రూపాయలు ఖరీదుచేయు పాత్రసామానుకు విరాళము యిచ్చిరి. నిన్నసాయంకాలము హాస్టల్ ఆవరణములో అమెరికన్ ఆసుపత్రి డాక్టరు శ్రీయుత కురుజెళ్ళ తామస్‌గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. హెడ్‌మాస్టర్ శ్రీయుత శింగరాజు శ్రీనివాసరావుగారు, హాస్టల్ నిర్మాణ వృత్తాంతమును తెల్పిరి. పూటుకూరి రామయ్యశ్రేష్ఠిగారు హాస్టల్ ప్రారంభోత్సవమును జరిపిరి.

దగాతూకాలుపయోగించినందులకు జరిమానాలు

భీమవరం, ఆగస్టు 22:—

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారైన శ్రీ బి. వీరాస్వామి నాయుడుగారు బుధవారం సంతలో, చింతపండు, మిర్చి వగైరా వర్తకుల యొక్కదగా తూకములు, సామగ్రి పట్టుకొని, 30 మంది వర్తకులను అరెస్టుచేసి వారిమీద సబ్‌మేజస్ట్రేటు కోర్టులో కేసులు రాఖలుచేసిరి. మేజస్ట్రేటుగారైన శ్రీ బి. వెంకయ్యనాయుడుగారు విచారణ గావించి వారందరికి ఇరవై యైదు రూపాయిలు చొ॥ న జరిమానా విధించినారు. జరిమానా చెల్లించనిచో 20 రోజులు సాధారణఖైదు అనుభవించాలని తీర్పు చెప్పారు.

కడపలో బియ్యానికిబదులు రాగులు

కడప, ఆగస్టు 22:—

కడపలో రేషనింగు స్కీముక్రింద ప్రతి ఒక్కొక్కరికి యొసగు 1/4 పడిబియ్యమును చాలనందున అట్టివారికి రాగులు కూడా కొరకునట్లు చేయుటకై జిల్లాలోనుండి రాగులు తెప్పించుటకు ప్రయత్నము చేయుచున్నామనియూ బియ్యమునకు మారుగా కనగలు రేషనింగుచేయుదురని ప్రబలిన వదంతి నిరాధారమనియూ కడప జిల్లాకలెక్టరుగారు "ఆంధ్రపత్రిక" విలేఖరితో చెప్పిరి.

కీ॥శే॥ ఎం. ఎం. తక్కిసాహెబ్ గారు

మచిలీపట్నం, ఆగస్టు 24:—

బందరు పురపాలక సంఘాధ్యక్షులగు ఎం. ఎం. తక్కీసాహెబ్‌గారు గతరాత్రి, హృదయచలన మాగిపోవుటచే ఆకస్మికముగ మరణించిరి. వీరు నవాబులవంశములోనివారు. మరణించునప్పటికి వీరికి వయస్సు 47 సం. లు. నాల్గుతరములు వరుసగా పురపాలక సంఘసభ్యులుగ నుండిరి.

పురప్రముఖులు చాలమంది శ్రీ కీర్తిశేషుని గృహమునకు జని వారియెడల తమ గౌరవభావమును వెల్లడించి వచ్చిరి. పూలబజారు, పండ్లబజారు తప్ప, పురమందలి బజారులన్నియు మూయబడెను. (స్వ. వి.)

చీరాల పంచాయతీబోర్డు

చీరాల, ఆగస్టు 23:—

చీరాల పంచాయతీబోర్డు 1 వ వార్డులో ఏర్పడిన ఖాళీని భర్తీచేయుటకు చీరాల సివిక్ బోర్డువారు నియమించిన అభ్యర్థి శ్రీయుత గాత్రం పాపయ్యగారు పోటీలేక సభ్యులుగా యెన్నుకొనబడిరి.

చదివి ఉచితంగా వాడి చూడండి!

ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో-టానిక్ పెరల్సు (రిజిస్టర్డు)

ఉచితంగా వాడి చూడండి.

నరాల బలహీనత, గుండెదడ, తల తిరుగుట, గుండెలోపోట్లు, శుక్రనష్టము, పల్చని రక్తము, నడుమునొప్పి, ఆకలి లేకపోవుట, యిత్యాది చిహ్నాలేమున్నా మీకు కనిపించిన ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో టానిక్ పెరల్సు (రిజిస్టర్డు) ఉచితపాకేజికి పోస్టేజికి గాను వెండిబిళ్ల స్టాంపులుపంపి తెప్పించుకొని 2 రోజులు వాడి దానియొక్క అద్భుతమైన గుణాన్ని గమనించండి. 40 పెరల్సు సీసా రు 2/- పోస్టేజిబగైరాలు వేరు. No.C

ఆంగ్లోఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి 2.

రమణవిల్వాస్టిని

వీర్యమును గట్టిపరచి, ధారణశక్తిని వృద్ధిచేసి సంభోగములో తృప్తి పొందించు పరమౌషధం. రూ. 1/- మజకమండారీ ఫార్మసీ, 184 వైనాలజారు, మద్రాసు.

కేవాళి:—రాజలక్ష్మి అండ్ కో.

అనంతపురము:—వై. సాంబయ్య, జార్జిపేట.

అనకాపల్లి:—కే. యం. బ్రదర్సు.

కాకినాడ: లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడు.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు

దొరకు స్థలము:

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు.

కీటులాగు, సలహా ఉచితము.



మా విన్నపము...

యుద్ధ పరిస్థితులవల్ల, ఇనుము, ఉక్కు తదితర ముడిపదార్థములు కంట్రోలు చేయబడి అని ముఖ్యమైన యుద్ధ కార్యములకు మాత్రమే వుపయోగింప బడుచున్నవి.

మా ఖాతాదారుల అవసరాలను పూర్తిగా సన్నద్ధము చేయజాలనందుకు చింతిల్లుచు మా సామానులను వారు అరుగు, తరుగులు సాధ్యమైనంత తక్కువగా యగునట్లు వాడి, మాకు తోడ్పడ గలందులకు కోరుచున్నాము.

ఐనప్పటికిన్నీ, మా ఖాతాదారుల హృదయపూర్వక సహకారమే మేము వాంఛించుటచేత వారిని అశ్రద్ధచేయము. మా సామానులను మరమ్మతుచేసి వారికి సౌకర్యములను, గూర్చుటలో యెక్కువ శ్రద్ధ వహించగలము.

ఈ ప్రస్తుత అసౌకర్య పరిస్థితులను ఓపికతో భరించి వున్నందులకు మా ఖాతాదారులకు మేము కృతజ్ఞులము. మా పనిముట్లు యెక్కువకాలం పనిచేయునట్లు, మా కర్మాగారములో వాటిని మరమ్మతు చేయించుకొన గోరుచున్నాము.

శాంతిస్థాపన జరిగి యీ నిబంధనలు సడలింప బడినప్పుడు, మా ఖాతాదారులకు అవసరమైన గొప్పరకము సామానులను విరివిగా సరఫరా చేయుటకు మా శాయశక్తులా పాటుపడుదుము యీలోగా వారికి మే మేమైనా పనిచేయగల్గినదున్నచో సంతోషపూర్వకముగా చేయుటకు సిద్ధముగా నున్నాము.

పి. ఎస్. జి. అండ్ సన్సు ఛారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్

పీలమేడు, కోయంబత్తూరు, దక్షిణ ఇండియా.

సంతానము తప్పక కలుగును

మందుఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా ఏడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8-వ రాత్రినుండి నియమము అక్కరలేదు. ఆమె గర్భవతి యగును. యీ మందు వేలమంది స్త్రీలకు సంతాన భిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో యేడుమోతాదు లుండును.

వెల రూ. 2/8/- పోస్టేజి రు. 0—9—0 వేరు.

అర్జన్సీ యీ దిగువ అడ్రసుకు వంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ.

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

ఉచితము

మా రేడియం స్యూగోల్డు, ఆభరణాలు అమ్మి నెలకు రు 800/-లు గణించుకొనుండి ఇది గీటురాతిపై అసలుబంగారంగా లేనుండి, తీసగాను, రకు గాను చేయనగును 6 తూలే రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు కాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తి వివరాలు ఉచితము. 2(2.111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

ఆయుర్వేద వైద్యులకు

మంచి సదుపాయములు

22 సం॥ అనుభవము. అందుచే మా ఔషధములు అత్యద్భుతముగా పనిచేయుచున్నవి. వైద్యులకు, పెద్ద ఆర్డర్లు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును.

సింధూరములు, లేహ్యములు, భస్మములు, అరిష్టములు దొరకును

చరకాశ్రమము, 5 అగ్రహారం సంబూరు

(బళ్లారిజిల్లా తప్పా) రాయలసీమ & నెల్లూరు జిల్లాలకు సోల్ ఏజంట్లు:

నేషనల్ మెడికల్ హాల్, కర్నూలు

భోజనానంతరం నిద్దరవస్తున్నా?

ఇది కడుపులో చేరిన అమ్లం వల్లనే వస్తుంది. ఆహారాయువులు పుట్టింది, ఆరోగ్యాన్ని చెడగొట్టుతుంది. బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia జీర్ణంజరబిరాడుమని ఏక మాత్రలుగాని పుచ్చుకొనండి. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia అమ్లాన్ని పోగొట్టి, బాధలనివారించును. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia మిక్సుల మంచి ఆరోగ్యంగా నుండగలుగుతుంది. కిమిద్దు లందరివద్దను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

నెం. 818. V.



కొన్నిరకాల టీలు మంచి రుచినికలిగి వుంటవి కాని నిద్రపోన్నా యివ్వవు; మరికొన్ని టీలకి వ్యతిరేకం. అనుభవజ్ఞుడైన తయారిదారుడు నరసూస్ టీ, అనుపమానమైన అదనపు యిష్టపదార్థములు.—రెంటిని ప్రసాదిస్తుంది.

త్వరలోనే కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, రంగూన్, కొలంబోలలో బ్రాంచీలు స్థాపింపబడును

సుగత వివరములకు మెయిలు ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

పోస్టబాక్సు: మదరాసు; సేలం.

MNTK.12

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

హిందూపురము మునిసిపలు కమీషనరువై విశ్వాసరాహిత్య తీర్మానము

హిందూపురము, ఆగస్టు 23:—

స్థానిక మునిసిపలు కమీషనరు జనాబ్ మొదరాలీఖాన్ గారిపై, 12 మంది మునిసిపలు సభ్యులుచే తేబడిన విశ్వాసరాహిత్య తీర్మానము, నేటివుదయము శ్రీ కట్టా వెంకటేశయ్యగారి అధ్యక్షతను జరిగిన ప్రత్యేకసమావేశములో చర్చింపబడెను.

సభకు 18 మంది సభ్యులు హాజరై యుండిరి.

జనాబు షేకు అహమ్మదు ఖాన్ గారు మునిసిపల్ ఆక్టు 3 వ రూలు ప్రకారము ఈ తీర్మానము ప్రవేశపెట్టుటకును, ఈ ప్రత్యేకసమావేశము జరుపుటకును పాకుడేదన తమ ఆక్షేపణ తెలియజేసిరి. ఛేర్మన్ గారును, ఎం. ఎస్. అశ్వద్ధయ్యగారును మునిసిపలు ఆక్టు 4 వ రూలు మరియు 20 (2) సెక్షన్ల ప్రకారం వారివాదనను ఖండించిరి.

కడపట విశ్వాసరాహిత్యతీర్మానమును ఓటుకుపెట్టగా 12 మంది సభ్యులు అనుకూలముగాను ఒకరు ప్రతికూలముగాను ఓటు చేసిరి.

రాయలసీమకు వైద్యసహాయం

గుంటూరుజిల్లా రిజిష్టర్డు దేశీయ వైద్యసంఘ కార్య నిర్వాహకవర్గ సమావేశము నూ నెల 20 వ తేదీన సాయంకాలము 4 గంటలకు తెనాలి శ్రీకన్యకా పరమేశ్వరీ ఆశ్రమములో డా॥ చందు సుబ్బారావుగారి అధ్యక్షతను రాయలసీమ వైద్యసహాయ విషయము నిర్ణయించుటకు జరుగునని ప్రధాన కార్యదర్శి దీని కృష్ణభట్టాచార్యులుగారు వ్రాస్తున్నారు:—

శ్రీ॥ శ్రీ॥ నగరూరు నారాయణరావు

బళ్లారి, ఆగస్టు 24:—

స్థానిక న్యాయవాది ప్రముఖులు శ్రీ నగరూరు నారాయణ రావుగారు నిన్నటిదినం మద్రాసులో కాలధర్మ మొందిరి. వీరు 4 పర్యాయములు మునిసిపలు ఛేర్మనుగ పనిచేసి యుండిరి. నేటిదినం జిల్లాకోర్టులో వీరి నిమిత్తమై ప్రశంస జరిగెను. వీరి గౌరవార్థమై మునిసిపలు కార్యాలయము కాస్త సేపటికు క్లబ్బు మూయబడెను.

శ్రీ యస్. శివరాజ్‌గారి బందరు రాక

బందరు, ఆగస్టు 22:—

సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిలు మెంబరు, ఆంధ్రదేశ సంఘ నాయకులగు శ్రీ ఎస్. శివరాజ్ గారు నిన్న సాయంకాలము బందరుకు కారుమీద వచ్చిరి. స్థానిక ఆంధ్ర మహాసభవారు వారిని ఆహ్వానించి రహదారి బంగాళాలో అల్పాహార విందొసగిరి. కొంతసేపటికి ఇంటర్వ్యూ నిచ్చినతర్వాత గుడివాడకు వెళ్లిరి.

బెంగుళూరులో నాగయ్యగారికి సన్మానం

బెంగుళూరు, ఆగస్టు 22:—

బెంగుళూరుకు వచ్చిన ప్రఖ్యాత ఆంధ్ర సినీమా నటకులు శ్రీ వి. నాగయ్యగారికి 'చిత్రసమాచార్' పత్రికా కార్యాలయంలో ఒకవిందు యివ్వబడెను. పలువురు ప్రముఖులు ఈ విందునకు వచ్చియుండిరి. తన గౌరవార్థమై ఏర్పాటుచేసిన గౌరవమునకు శ్రీ నాగయ్యగారు కృతజ్ఞత తెలుపుచు తాను త్వరలో ఒక కన్నడ చిత్రము తీయ సంకల్పించుకొనినట్లు ప్రకటించిరి.

రాయలసీమ క్షామనిధి

వరంగలు వసూళ్లు

రాయలసీమ క్షామనిధికి వరంగలులో శ్రీ యస్. శ్రీరాములు, మల్లిపాం సుందరరాజు మొదలగు మిత్రులు రూ. 455 రూపాయలు వసూలు చేసి ఆంధ్రపత్రికా కార్యాలయానికి పంపియుండిరి. ఈ వసూళ్లలో పదిరూప్యములన్న ఎక్కువబడిన మొత్తముల ఇచ్చినవారి పేర్లు ఈదిగువ ప్రకటింపబడినవి.

కొండూరు వెంకట్రాజం అండ్ బ్రదర్సు రు. 116, సిద్ధంశెట్టి లింగయ్య 51, తోట చంద్రశేఖరము 51, టి సూర్య నారాయణమూర్తి డాక్టరు 26, కె. రామయ్యర్ అండ్ బ్రదర్సు, శివశంకరవిలాస్ హోటల్ 25, రామిని మల్లయ్యగారిరాజు మెయులి 20, చిదర రాజశేఖరము 20, గుడిమెట్ల వెంకట్రావు జగన్నాథరావు అండ్ బ్రదర్సు 20, మోహన్‌లాల్ ముకుందాస్ 11, ఆర్. మోహన్‌లాల్ కంపెనీ 11, చెలిదె నరుసయ్య 11, పొలా కృష్ణమూర్తి 11, కె. లక్ష్మీనారాయణ 11, భూపతి రామన్న 11, మూడిశెట్టి లక్ష్మీనారాయణ 10, గుజ్జర్ గోపాల్ దత్తురావుగార్లు 10. రు. 455-0-0

కలకత్తా క్షుద్బాధితులు

'సంఘం, ఆహారం' అనే శీర్షికను బెంగాలు రాష్ట్రంలోని కౌటకపరిస్థితుల పైనా, ప్రజల బాధలపైనా వ్యాఖ్యానిస్తూ 'స్టేట్సుమన్' పత్రిక ఈ మర్మ నివిధంగా రాసింది.

కరువుకాలంలో సాంఘిక స్థిరత్వం సాధ్యంకాదు. నడిసముద్రంలో చిక్కుపడ్డ నావికులు చేతనున్న ఆహారాన్ని జాగ్రత్తగానూ, సమానంగానూ పంచుకోవాలని తాతపాలకోరుస్తూ సంపత్సమృద్ధమైన లోజల్లో రోమక సామ్రాజ్య తత్వశాస్త్రజ్ఞులు లాంకరు రాశారు. పదిమందికి సరిపడే పరిమితులున్నప్పుడు సరే. కేవలం ఒక్కబొట్టకు కూడా చాలినంత లేనప్పుడేమి జరుగును? ఆకాస్తకూ పదిమందీ పైబడి పెనగులాడుకోటం చితికిపోయిన మానవస్వభావంకాదూ? దుర్భరదారిద్ర్యం చుట్టుముట్టినప్పుడు బెంగాలులో ప్రస్తుతం అనేకుల యింట్లల్లో దరిద్రదేవత తాండవిస్తోంది—ఎవరికి వారు నూరు తమనూ తమ బిడ్డపాపలనూ పంరక్షించుకోడానికి చూస్తారు. వారిలో చాలామంది తమకంటె మరొక తమబిడ్డల ప్రాణరక్షణకు పాకులాడుతారు. ఏ పుపాయంచేతనైనాసరే తిండిదొరకాలి బొందిలో ప్రాణాలు నిలవాలి.

కలకత్తాదృశ్యాలు

కలకత్తాలో బంగారంపండుతుందనే పిచ్చినమ్మకంతో, కడుపు నిండిన పట్టెజనం యావత్తూ చారెడు మెతుకులకోసం కలకత్తాచేరుతూవుంటారు. కాబట్టి కలకత్తాలోనూ, తదితర పెద్దపట్టణాల్లోనూ యిరవైనాలుగుగంటలూ ఏపొద్దుచూసినా, నూర్లకొలదీ, వేలకొలదీ స్త్రీలు, పురుషులు, శిశువులూ వీధుల్లోనూ అడుగులమీదనూ, చెట్లనీడనూ, జాడ్యగ్రస్తులై శల్యావశిష్టులై నిరాధారంగా 'పడివుండటం చూడవచ్చు. క్షుద్బాధతో కుమిలిపోయేవారికి నిద్రరావటమే గొప్ప అదృష్టం; కనీసం ఆకాస్సేపైనా కడుపుమంటలేకుండా పోతుంది. ఆగతికంగా వీధుల్లో పడి మరణించినవారి కళేబరాలను యెత్తిపారేశేవారు మహాశ్చర్యం చేస్తున్నారు; అందుకు సందేహం లేదు. కాని, బహిరంగ ప్రదేశాల్లో ఘోరమైన ఈదృశ్యాలు చూడలేకనో, దుర్భరమైన దుర్దశాన్ని భరింపలేకనో చాలావారికి అనాగ్రహేత సంస్కారం జరుగుతోంది.

చారెడు గంజితో ప్రాణాలు దేహాన్ని అంటిపెట్టుకుని వుండొచ్చుకాని, అప్పుడప్పుడు లభించే ఒక్కముద్దవల్ల సంసారం గడవదు. సంసార నిర్వహణంమీదనే సాంఘిక స్థిరత్వం, సంఘంయొక్క ఆరోగ్యం ఆధారపడివుంటవి. బెంగాలులో ధర్మాత్ములు కొందరు అన్నసత్రాలు నెలకొల్పి చేస్తున్న పనిని మేమిదివరకు కొంతవంకు ప్రకటించేవున్నాం. ఇంతకంటె ఎక్కువపని జరగవలసివుంది. ఆరేడేండ్ల అనాథ బాలబాలికలెందర్నో కలకత్తావీధుల్లోనూ, వాకిండ్లల్లోనూ, గోడలమాటునూ నిద్రిస్తూవుండగా చూస్తున్నామే పిల్లల తల్లిదండ్రులేరీ? ఏమైనారు? ఈ బాలబాలికల తల్లిదండ్రులు తిరిగి పిల్లలను కనుక్కోగలరా? కనుక్కోని మళ్లీ తిమతమ తావులకు చేర వేయగలరని నమ్మగలమా?

గొప్పఅరిష్టం

ఇంతకంటె గొప్పఅరిష్టం మరొకటుంది. పురుషులీ విషయం బహిరంగంగా చెప్పటానికి సందేహిస్తున్నారు. ఇల్లూ వాకిలీ లేక, నా అనే ఆధారంలేక దిక్కుమాలిన యౌవనవతు లనేకమంది అదృశ్యులౌతున్నారు. వారినిసీచవృత్తిలోకి దించి, వాళ్లబల్ల డెబ్బుగణించడానికి పూనుకున్న వ్యాపారస్థులబల్లల్లో పడకుండా తప్పించుకోటానికి ఈ దిక్కులేనివాళ్లకు శక్తి ఏదీ? పట్టణవాసపు పాపపంకిలంలో చిక్కుకున్న ఈ దౌర్భాగ్యజనిత లెంతో మంది తిరిగి తమ గ్రామాలు చేరుకోలేరు. ఒకవేళ తప్పిదారి ఎవరైనా చేరుకోగలిగినా వారు సంఘంలో చెలివేయ బడినవారే అవుతారు. బెంగాలులో నేడు పరిస్థితులు అనేకవిధాల సంఘాన్ని పడించక తప్పవు. ఈ దుస్థితీ, ఈ దుర్భర దారిద్ర్యమూ ఇంతటితో తీరేట్టు కూడా కనిపించదు.

కలకత్తా, ఆగస్టు 24:—

ఈవారాళ కలకత్తాలో మోమపీడితులను 62 మందిని వైద్యశాలలలో చేర్చారు. వీరిలో 14 మంది చనిపోయారు.



ఆకలిబాధచే కృశించి నిలచుటకుకూడ శక్తిలేకరోడుపైపడిన తల్లి బిడ్డ ఆవెనక క్షుద్బాధచే మరణావస్థయందున్న ఒక వృద్ధుడు.

ఒక ఉచితభోజనశాలలో ఆహారానికై కాచుకొనియున్న అర్భకులు వీరితల్లులు వీరినిచ్చటకు తీసికొనివచ్చి వదలిపోయిరి.



ఆహారానికై కొన్నిగంటలకాలము వేచియున్న ఒక స్త్రీ స్పృహతప్పి పడిపోయెను. ('స్టేట్సుమెను'నుండి)

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 25:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషీన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	83-8-0	86-0-0
,, బజారుధర ,,	88-0-0	

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం ఫ్లాటులేదు

ఎక్సుపెల్లర్	164-0-0	165-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి 15-12-9

ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-పరకం 185-0-0 190-0-0

చక్కెర

కాన్పూరు	43-15-3	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 25:— 1-0 గం.

పవరను 1-కి	(టోపుధర)	51-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	51-4-0
పెట్లా బంగారు	(తులం)	71-8-0
గోల్డు మూసా తులము 1-కి		70-12-0
వీసు వెండి తులము 100-కి	(రెడి)	109-0-0
వెండి తులం 1-కి		1-2 0

సంపాదక లేఖ:

పాపఘ్ని-పెన్నాప్రాజక్టులు

ఆంధ్రపత్రికా సంపాదకులకు,

అయ్యా!

కడపజిల్లాలో పాపఘ్ని, పెన్నానదులకు డాములుంగట్టుట కనువగునా కాదా అను విషయం భూగర్భపరిశోధనశాఖవారు పరిశీలించారు. వారు తమ 1942-43 సం॥ నివేదికలో ఈ విషయం ప్రస్తావించారు. అందుపై మద్రాసుప్రభుత్వం ఆగస్టు 16 వ తేదీ 'ప్రెస్‌నోటు' ప్రకటించింది.

పాపఘ్నినదికి వెలిసుళ్ళవద్ద డాము కట్టుట కుపయోగపడదని పెన్నానదికి గండికోటవద్ద డాముకట్టుట కుపయోగపడునని సూచించారు.

ఈ పాపఘ్నికి వెలిసుళ్ళవద్ద డాము కట్టుటకు వీలెందుకులేదో ఎందు కుపయోగపడదో మరి యేవిధంగా కట్టితే, మరి యే ప్రదేశంలో కట్టితే బాగుంటుందో పరిశీలించాలి. ఇక పెన్నానదికి పెనుగొండవద్ద డాము గట్టుటకు వలనుపడునని వీరన్నారు అన్నారు. గనుక ప్రభుత్వ అభ్యంతరాలలో ఒకటి వదలిపోయింది. ఈ పెన్నా డాము వెంటనే నిర్మించుటకు అధికోత్పత్తికి సహాయపడుటకు ఆందోళన చేయవలసియున్నది. రాష్ట్రంలో అక్కడక్కడ చిన్నచిన్న ప్రాజక్టులను ప్రభుత్వం నిర్మాణయే ర్పాట్లు చేస్తున్నది కావున వెంటనే డాము నిర్మింపబడునట్లు చూడవలసియున్నది.

వావిలాల గోపాలకృష్ణయ్య,
పత్తెనపల్లి.

ప్యావట్రు

ఆగస్టు 22:—వ్యావట్రు గ్రామమునందలి శ్రీ నన్నయార్య గ్రంథాలయమునకు నూత్న భవన నిర్మాణము నిమిత్తము పౌరులు 4 వేల రూపాయలు వసూలుచేసినారు. ది 20 తేదీన శ్రీ పరుచూరి వెంకయ్యగారి ఆధ్వర్యమున శంకుస్థాపన కార్యముజరిగినది.

మదనపల్లి

ఆగస్టు 22:— మదనపల్లి బోర్డు హైస్కూలు ఉపాధ్యాయసంఘపు వార్షికోత్సవము శ్రీ యస్. యం. ఉస్మాన్ (జిల్లా విద్యాశాఖాధికారి) గారి అధ్యక్షతను జరిగెను. శ్రీ వై. రామయోగిగారు వార్షిక నివేదికను సమర్పించిన పిమ్మట కోయంబత్తూరు కేంబిడ్జ్‌స్కూల్ ఇన్‌స్పెక్ట్రెస్ గారు ప్రారంభోపన్యాసము నొసంగిరి. కార్యదర్శి శ్రీ వై. రామయోగిగారు అభివందనము లర్పించిరి.

కడప

ఆగస్టు 22:— కడప గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలో ఆర్. యం. ఓ. గా యుండిన డాక్టరు లక్ష్మీనరసింహము పంతులుగారిని సిద్ధవటమునకు మార్చినందువల్ల ఇచ్చట మిత్రులు వారిగౌరవార్థము విందుచేసి అనేకులకు అన్నదానము చేసిరి.

కడప టవున్ పెద్దవెస్టవీధిలో యుండు మునిసిపిల్ ఎలిమెంటరీ బాలికాపాఠశాల జూనియర్ రెడ్‌క్రాస్‌వారు మొన్నటిదినం 200 వీదలకు అన్నదానముచేసిరి.

భీమవరం

ఆగస్టు 22:—భీమవరం కోఆపరేటివు యూనియన్ మహాజనసభ మొన్న యూనియన్ ఆఫీసులో జరిగినది. ఈ క్రింది నూతన కార్యనిర్వాహకవర్గము ఎన్నుకోబడినది.

శ్రీ వెంగళ్వల సత్యనారాయణగారు (అధ్యక్షులు) ద్రోణంరాజు బుచ్చినారాయణమూర్తిగారు (కార్యదర్శి) శ్రీ చుమర్రి వెంకటసత్యనారాయణమూర్తి, మేకల సుబ్బారావు, కడియం రామన్న, చవాకుల రంగయ్య, కొత్తపల్లి వెంకట్రాజుగార్లు డైరక్టరులు.

గణపవరం

ఆగస్టు 21:— శ్రీ మాధవస్వామి రయిస్కిల్లులో శ్రీయుత నంద్యాల కృష్ణంరాజుగారి అధ్యక్షతను వైశ్య వ్యాయామసమితి పభాధ్యక్షులు గార్లపాటి చలపతిరావుగారు యోగాసనములు, సూర్యనమస్కారములు, బలప్రదర్శనములు ప్రదర్శించిరి. ఆచార్యులవారిచే శ్రీ వీరాంజనేయ వైశ్య వ్యాయామసంఘం ప్రారంభింపబడినది. శ్రీ చలపతిరావుగారికి రెండు రజతపాత్రలున్నూ వ్యాయామకళపత్రికకు గాను నూటపదహారు రూపాయలున్నూ శ్రీ కన్యకాపరమేశ్వరి వైశ్యసంఘమువారిచే బహూకరింపబడినవి.

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, ఆగస్టు 25:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు.	అ. పై.
64/2 నిప్పాన్ చలదరకం	34-0-0	
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150	(ఏ) ఫ్లాటులేదు
(150 నెం. 1) తోతి	,,	
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)		
జపాను రెయాన్ నూలు		ఫ్లాటులేదు
సుధారమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-0-0	
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	12-4-0	
60 నెం (5పౌనులు) బూడిదరంగు	21-8-0	
80 నెం (5 పౌనులు)	28-6-0	

మదరాసు రేడియో

(26-8-1943 గురువారం)

(వి. యు. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 యస్. లక్ష్మీనరసింహశాస్త్రి (ఫిడేలు)

మ. 1-0 యస్. లక్ష్మీనరసింహశాస్త్రి (ఫిడేలు) 1-40 రికార్డులు. 2-5 వీణ. 2-10 పి. రామచంద్రన్. 2-30 హైస్కూళ్లకై తెలుగులో ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై తమిళమునప్రసారం. 5-30 యం. యస్. శివరాజన్. 6-15 రికార్డులు. 7-0 తమిళప్రసంగం. 7-10 పి. రామచంద్రన్. 7-45 యంధ్రానంతరం - విద్యావిధానం - తెలుగులో శ్రీ భూజా శివరామకృష్ణరావు ప్రసంగం. 8-0 ఏ. ఆర్. సుందరం. 10-0 నుండి 10-30 యం. యస్. శివరాజన్.

(48.78 మీ) ఉ. 7-40 తెలుగువార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

సా. 4-0 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 పి. రామచంద్రన్. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(49.73 మీ.) రాత్రి. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.

అఖిలభారత వాతావరణం

పూనా, ఆగస్టు 25:—

(1) అత్యధిక (2) అల్పోష్ణతలు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు ఆగస్టు 21 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దిగువప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	80	75	1.7
బొంబాయి	86	77	—
కలకత్తా	91	78	0.8
కాన్పూరు	82	78	0
కటకం	85	74	3.5
డార్జిలింగ్	68	59	1.0
ఢిల్లీ	96	80	0
జేరా డన్	83	71	5.7
జబల్‌పూర్	102	79	0
కరాచి	84	76	0
లాహోరు	103	83	0
లక్నో	85	77	0
మదరాసు	95	78	0
నాగపూరు	88	76	0
పాట్నా	90	78	0.3
పెషావరు	103	82	0
సీమ్లా	64	59	0.7
షిలాంగ్	0	0	0

పారిస్ ప్రాంతంపై బాంబులు

లండను, ఆగస్టు 24:—

పారిసు ప్రాంతంపై మంగళవారం మధ్యాహ్నం మిత్ర విమానాలు దాడిసలిపి బాంబులు వేసిరని ఒక ప్రకటనగావింపబడినది.

జోవెన్ హోగనును జర్మనులు ఆక్రమించారు

స్టాకుహోం, ఆగస్టు 24:—

జర్మనులు కోపెన్‌హేగనును పూర్తిగా ఆక్రమించారు.

రాబడిపన్ను

ఢిల్లీ, ఆగస్టు 24:—

రాబడిపన్ను, ఆదనపులాభాలపన్నులక్రింద యుద్ధపు బాండ్లుకొనుపద్ధతి ఇప్పటినుండి అంగీకరించబడుననియు ప్రభుత్వంవారు ప్రకటిస్తున్నారు. మూడు నెలలకు మించి, వందలలో డిపాటుచేయువారికి పన్ను చెల్లించవలసిన తేదీసరికి పాలుకి నూటికి 2 చొ॥న వడ్డీ యివ్వబడును.

ఆదిఆంధ్రసంఘం

మదరాసు, ఆగస్టు 25:—

రాయపేట ఇజోయి భవనమునందు ఆదిఆంధ్ర శ్రేయోభివృద్ధి సంఘసభ ఆదివారం ఎస్. నీలకంఠంగారి అధ్యక్షతను జరిగెను. అధ్యక్షులు పత్యులకు విందుచేసిరి. నిమ్నజాతులకు కేంద్రప్రభుత్వోద్యోగాలలో నూటికి 81/3 వంతు సంపాదించినందుకు డా॥ అంబేద్కరుగారిని అభినందించుచు సభలో తీర్మానించబడెను.

ఎలెక్ట్రికు బల్బుల చోరి

కొన్నాళ్లుగా మదరాసునగరమున అక్కడక్కడ ఎలెక్ట్రికుబల్బులు దొరపోవుచుండెను. పోలీసులు యిపుడు సెంటు థామసు మౌంటురుండివచ్చిన యిద్దరువ్యక్తులను యీ సందర్భమున అరెస్టుచేసియున్నారు. వారివద్ద మూడుబల్బులు దొరికెను.

యం. సి. సి. హాకీ

పై పందెములలో యం. యం. సి. జట్టు యం. యస్. యం. వైశ్యే (బి) జట్టును 3-1 గోలులతో నిన్న సాయంత్రం ఓడించెను.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.